## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 251 శుక్రవారం, ఏప్రిల్ 11, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# యంగ్ ఇండియా నా బ్రాండ్



- విద్య, ఉద్యోగావకాశాలే లక్ష్యం
- సర్కారు ఆధ్వర్యంలో ప్రీ స్కూళ్లు పెడతాం
- పిల్లలకు ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం
- పేదలకు మంచి విద్య అందించేందుకే ఈ ఆలోచన
- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శకుస్థాపనలో రేవంత్

**హైదరాబాద్:** ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది

మిగతా 2లో



## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి: నారా లోకేశ్

**ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్**

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల ఆసుపత్రి నిర్మాణమన్న లోకేశ్**



మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు. చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేశ్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేశ్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు.



## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

**వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి**

**పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి**

**అధికారులకు సూచించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్:** బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా

మిగతా 2లో

## మేము చైనీయులం.. దేనికైనా రెడీ



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ దెబ్బకు కెనడా మినహా ప్రపంచదేశాలన్నీ కిక్కురుమనకుండా కూర్చొంటే, డ్రాగన్ కంట్రీ చైనా మాత్రం అడుగడుగునా అమెరికాకు ఎదురు నిలబడుతోంది. నువ్వెంతంటే

మిగతా 2లో

## ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

2లో



## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

**హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం**

**అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన**

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి

మిగతా 2లో





## ప్రతిష్ఠాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

**ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు-వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో

మిగతా 2లో



## వేసవి సెలవులు.. చర్లపల్లి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు

వేసవి సెలవులను పురస్కరించుకొని దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి – శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంలో 24 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రేపటి నుంచి జూన్ 27వ తేదీ వరకు ప్రతి శుక్రవారం చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్డు రైలు నడుస్తుండగా, ఎల్లుండి నుంచి జూన్ 28వ తేదీ వరకు ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు – చర్లపల్లి మధ్య ఈ రైళ్లు ప్రయాణిస్తాయి. నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్‌లలో రైళ్లు ఆగుతాయి. అయితే, చర్లపల్లి స్టేషన్ నుంచి, అలాగే శ్రీకాకుళం రోడ్డు నుంచి ఏ సమయంలో బయలుదేరుతాయనే వివరాలను మాత్రం రైల్వే శాఖ ప్రకటనలో వెల్లడించలేదు.

## తహవూర్ రాణా అరెస్టు



# యంగ్ ఇండియా నా బ్రాండ్

మొదటి పేజీ తరువాయి

ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా




తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించి కేంద్ర కమిటీ

హైదరాబాద్: నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ- చైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

హైదరాబాద్: రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నందున వీలైనంత త్వరలో చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీపాల్‌రెడ్డి గురువారం ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, సంఘం నేతలు మహ్మద్ అబ్దుల్ గఫార్, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి భట్టిని కలిసిన వారిలో ఉన్నారు.

# మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

మొదటి పేజీ తరువాయి

తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది.

# తహవూర్ రాణా అరెస్ట్..



మొదటి పేజీ తరువాయి

ఎన్ఐఎలోని 12 మంది సీనియర్ అధికారుల బృందంతో విచారణ చేస్తారు. రాణా నుంచి మరిన్ని వివరాలు రాబట్టడానికి, కోర్టులో పోలీస్ కస్టడీ కోరుతారు. ఈ దశలో అతని పాస్‌పోర్ట్‌లు, డాక్యుమెంట్లు, కమ్యూనికేషన్ పరికరాలను పరిశీలన జరుగుతుంది. అతని సహచరులతో సంబంధాలపై విచారణ చేపడతారు. కుట్రలు,ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయా అనే కోణంలో ప్రశ్నలు ఉంటాయి. పోలీస్ విచారణ ముగిసిన తర్వాత, అతనిని జైల్లో జుడిషియల్ కస్టడీకి తీసుకుంటారు. ఈ దశలో కోర్టులో చార్జ్ షీట్ దాఖలవుతుంది. ప్రతి 14 రోజులకు ఒకసారి రిమాండ్ పొడిగింపు.ఎన్ఐఏ/సీబీఐ వంటి సంస్థలు సేకరించిన ఆధారాల ఆధారంగా యూఏపీఏ, ఐపీసీ, ఆయుధ చట్టాలలోని సెక్షన్ల కింద కోర్టులో చార్జ్‌షీట్ నమోదు చేస్తారు.

**తహవూర్ రాణాకు శిక్ష పడేది అప్పుడే**

అంతర్జాతీయ సంబంధాలు, విదేశీ ఉగ్రవాద సంస్థల నుండి మద్దతు, డబ్బు మార్పిడి లింకులు పరిశీలన ఉంటుంది. చార్జ్ షీట్ కోర్టు ఆమోదించిన తరువాత అభియోగాలపై రాణా తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తారు. ప్రభుత్వ తరఫున ప్రాసిక్యూషన్ ఆధారాలు సమర్పిస్తుంది. తుది తీర్పు రీత్యా శిక్ష అమలవుతుంది. ఆధారాల బలాన్ని బట్టి ఈ మొత్తం ప్రక్రియ నెలల నుంచి సంవత్సరాల వరకూ సాగే అవకాశం ఉంటుంది.

**ఎవరి తహవూర్ రాణా**

పాకిస్తాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడైన తహవూర్ రాణా, 2008 ముంబై ఉగ్రవాద దాడుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఆ మరుసటి ఏడాది %ఖీదీ×% అతన్ని అరెస్టు చేసింది. రాణాను భారతదేశానికి అప్పగించడానికి అమెరికా సుప్రీంకోర్టు జనవరి 25, 2024న ఆమోదం తెలిపింది. అయితే ఈ కేసులో రాణా తనను తప్పుగా దోషిగా ప్రకటించారని చెప్పి రివ్యూ పిటిషన్ దాఖలు చేశాడు. కానీ కోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇక.. భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించడానికి అధ్యక్షుడు ట్రంప్ ఆమోదించారు. దీంతో ట్రంప్‌కి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే.. ఆ తర్వాత కూడా భారత్‌కు తరలించే అంశంపై రాణా ఊరట కోసం ప్రయత్నించినప్పటికీ.. దారులన్నీ అప్పటికే మూసుకుపోయాయి.

**రాణాకు వీఐపీ ట్రీట్మెంట్.. బిర్యానీలతో మేపొద్దు**

26/11 ముంబై దాడుల కీలక సూత్రధారి,లష్కరే తోయిబా ఉగ్రవాది తహవుర్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి వచ్చిన తహవుర్ రాణాను తీసుకు వచ్చిన ప్రత్యేక విమానం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ల్యాండయ్యింది. ఈ తరుణంలో రాణాకు జైల్లో వీఐపీ ట్రీట్మెంట్ అంటే ప్రత్యేక సెల్, బిర్యానీ వంటి వీఐపీ ట్రీట్మెంట్ ఇ?వ్వకూడదని, అతన్ని ఉరితీయాలని దేశ ప్రజలు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**తహవూర్ రాణాను ఉరితీయాలి**

వారిలో 2008లో ముంబై ఉగ్రవాద దాడుల నుండి అనేక మందిని ప్రాణాలు కాపాడిన స్థానిక టీసెల్లర్ ఛోటు చాయ్ వాలా అలియాస్ మహ్మద్ తౌఫిక్ సైతం ఉన్నారు. ఉగ్రవాదులను అంతం చేయాలంటే దేశంలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పీటీఐతో మాట్లాడారు. అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవూర్ రాణాకు ప్రత్యేక సెల్ లేదా, బిర్యానీ, ఇతర సౌకర్యాలు అందించాల్సిన అవసరం లేదన్నారు 'రాణాను భారత్‌కు తీసుకుని రావడం శుభపరిణామం. కానీ అతనిని 15 రోజుల్లో లేదా రెండు మూడు నెలల్లో బహిరంగంగా ఉరితీయాలి. ఇలాంటి ఉగ్రవాదులకు ఎటువంటి ప్రత్యేక వసతులు ఇవ్వాల్సిన అవసరం లేదు. అజ్మల్ కసబ్‌కు జైల్లో అందించిన వీఐపీ ట్రీట్మెంట్ ఇవ్వకూడదు. ఇలాంటి వారిపై కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వృథా. రాణాను ఉరితీసేవరకు తాను ఎదురు చూస్తాను. నాటి ఉగ్రదాడి బాధితులకు ప్రభుత్వం సహాయం అందించింది. కానీ డబ్బుతో ప్రాణాల్ని తిరిగి తెచ్చుకోలేం కదా?' అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**ఉగ్రమూకల నుంచి ప్రజల్ని కాపాడి**

2008 నవంబర్‌లో ఉగ్రవాదుల దాడి జరిగినప్పుడు దక్షిణ ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ సమీపంలో మహ్మద్ తౌఫిక్ టీ స్టాల్ నడుపుతున్నారు.ఆ సమయంలో ఉగ్రవాదులు దాడిలో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల్ని చూసిన తౌఫిక్ అప్రమత్తమయ్యారు.వెంటనే వారిని ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని,జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వారిని సురక్షితంగా ఉగ్రవాదుల నుంచి తప్పించారు. అప్పటికే ముష్కరుల చేతిలో గాయపడిన బాధితుల్ని ఆస్పత్రి తరలించారు.

## మొదటి పేజీ తరువాయి




### చెట్లను నరికివేస్తే చర్యలేవీ

హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యుర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, 50 శాతం కేసుల్లో అసలు రిపోర్ట్ చేయకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే దత్తత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### మేము చైనీయులం.. దేనికైనా రెడీ

నువ్వెంత అనేలా ముందుకు సాగుతోంది. అమెరికా టారిఫ్స్ వేస్తే తాము కూడా దెబ్బకు దెబ్బ కొడతామనేలా సై అంటే సై అంటోంది. తాజాగా చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మరింత ముందుకెళ్లి "మేము చైనీయులం ఎవరికీ తలొగ్గం" అంటూ ముందుకొచ్చింది. మావో నింగ్ తన ఎక్స్ ఖాతాలో అమెరికాకి ధీటుగా ఒక పోస్ట్ పెట్టారు. ఇదిప్పుడు యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. చైనా, అమెరికా మధ్య సుంకాల యుద్ధం ఒక పక్క కొనసాగుతుంటే, మావో నింగ్ విప్లవాత్మక ప్రకటన చేశారు. "చైనా రెచ్చగొట్టే చర్యలకు భయపడదు.. అది వెనక్కి తగ్గదు" అని అన్నారు. అంతేకాదు, 1953లో అమెరికాతో యుద్ధంలో ఉన్న చైనా మాజీ నాయకుడు మావో జెడాంగ్ వీడియోను మావో నింగ్ షేర్ చేశారు. మావో నింగ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, జెడాంగ్ ఇలా అన్నారు, "ఈ యుద్ధం ఎంతకాలం ఉంటుందో తెలియదు. ఇది ఒకప్పుడు అధ్యక్షుడు ట్రూమాన్ మీద ఆధారపడి ఉండేది. అదిప్పుడు అధ్యక్షుడు ఐసెన్ హోవర్ మీద ఆధారపడి ఉంది. తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరైనా సరే అది వారి ఇష్టం. ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దానితో సంబంధం లేకుండా, మేము ఎప్పటికీ లొంగం. మేము పూర్తిగా విజయం సాధించే వరకు పోరాడుతాము" అని జెడాంగ్ అన్నారు. ఇలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం చైనాపై సుంకాలను తక్షణమే 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 10 నుండి అమెరికా వస్తువులపై సుంకాన్ని 34 శాతం నుండి 84 శాతానికి పెంచిన చైనా ప్రతీకార చర్య తర్వాత అమెరికా అధ్యక్షుడు ఈ కొత్త టారిఫ్ ప్రకటించారు.

### ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి.

# టాటా మ్యాక్సీ ఢీకొని మహిళ మృతి



పల్నాటి బ్యూరో జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10. మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు దగ్గర, గురువారం ఉదయం 6 గంటలకు, పొలం పనికి వెళ్తున్న షేక్ ఖాదర్ బి(55 సంవత్సరాల) అనే మహిళ, రోడ్డు దాటే క్రమంలో, అటుగా వెళుతున్న టాటా మ్యాక్సీ ఢీకొని అక్కడికక్కడే ఆమె మరణించింది. ఆమె మృతుదేహాన్ని మాచర్ల ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. అనంతరం ఆమె మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ఘటన పు మాచర్ల టౌన్ పోలీస్ స్టేషన్లో టాటా మ్యాక్సీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంధ్యారాణి తెలిపారు.



## శవ రాజకీయాలు ఇకనైనా మానుకో జగన్.

## ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి రాలేదా

### యాగంటి మల్లికార్జున రావు

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 10

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవరాజకీయాలు ఇకనైనా మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ ఒక సామాన్య ఎమ్మెల్యే మాత్రమేనని అయినా కానీ కూటమి ప్రభుత్వం జెట్ క్యాటగిరి కేటాయించిందన్నారు. రాప్తాడు నియోజకవర్గం లో వ్యక్తిగత కారణాలవల్ల కుటుంబ కలహాల వల్ల జరిగిన హత్య ను, రాజకీయ రంగు పులిమి రాజకీయ లబ్ధి కోసం అక్కడకు వెళ్లి రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీసులను దూషించడం హేయమన్నారు. రాప్తాడు లో వైసీపీ కార్యకర్తలు పోలీసు వారిపై దాడి చేసి నానా రభస చేసి శాంతి, భద్రతలకు విఘాతం కల్పించారన్నారు. పోలీసులు తప్పు చేశారని వారిని బట్టలూడదీసి కొడతాననడం పై యాగంటి తీవ్రంగా ఖండించారు.నైతిక విలువలను మరచి మాట్లాడటం బెదిరించడం సరైన పద్ధతి కాదు జగన్ అని హితవు పలికారు. 2024 ఎలక్షన్లో ఉద్యోగస్తులు, ప్రజలు కలిసి వైసిపి బట్టలూడదీసి మరి కొట్టి 11 సీట్లకే పరిమితం చేసిన న ఇంకా సిగ్గు రాలేదన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకొని రాజకీయం రాజకీయం లాగా చేస్తే బాగుంటదన్నారు. గతంలో చంద్రబాబు, లోకేష్ పాదయాత్రలో కనీసం స్టూల్ వేసుకొని కూర్చొని మాట్లాడడానికి కూడా అవకాశం కల్పించలేదన్నారు. ఇదే పోలీసు వ్యవస్థ అడ్డుపెట్టుకొని గత ఐదేళ్లలో కక్ష సాధింపు చర్యలు చేయలేదా వారిపై తప్పుడు కేసులు పెట్టించి ప్రతిపక్ష నాయకుల్ని వేధించిన ఘనత నీదే కదా జగన్ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి మార్చుకొని ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తే బాగుంటుందన్నారు.



## లిబర్టీ చిల్డన్స్ హోమ్ లో చిన్నారుల మధ్య ఘనంగా ఏలూరు ఎంపీ జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 10

చింతలపూడి మండలం బట్టువారిగూడెం లో ఉన్న లిబర్టీ చిల్డ్రన్స్ హోమ్ లో చిన్నారుల మధ్య ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ శాసన సభ్యులు మాట్లాడుతూ..ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలు ఉన్నవారని ఎల్లపుడు ప్రజల గురించి వారి యొక్క అభివృద్ధి గురించి తపన కలిగివున్నారని పుట్టినరోజు శుభాకాంక్షలు ఎంపీ సార్ అని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసారు, అనంతరం స్థానిక పట్టణ మరియు మండల కూటమి నాయకుల తో కలసి భోజనాలు ఏర్పాటు చేసి వడ్డించారు.





## సచివాలయంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటో ఫ్రేమ్స్ ని ఏర్పాటు చేసిన కూటమి నాయకులు.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 10.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోనీ మాచర్ల మండల పరిధిలోని దక్షిణ విజయపురి సౌత్ లోనీ స్థానిక సాయిబాబా గుడి వద్ద గల గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఫ్రేమ్స్ నీ స్థానిక కుటమి నాయకులైన రాగిడి సువర్ణ బాబు, బాలస్వామి, అందుగుల యాకోబు, జనసేన నాయకులు రమేష్ నాయుడు, రాహుల్ , గ్రామ వార్డు సచివాలయసిబ్బంది, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొండ నాలుకకు మందు వేసి!! ఉన్న నాలుక ఊడపెరుక్కున్నట్లు ఉంది?

### ఎయిర్టెల్ సిగ్నెల్ బాలా రం గ్రామములో



జన సముద్రం న్యూస్ తేది 10 అల్లూరి జిల్లా ఇంచార్జి,, కొయ్యూరు మండలం బాలారం గ్రామములో ఎయిర్టెల్ సిగ్నల్ చాలా దారణం గా ఉంది. ఎయిర్టెల్ టౌవర్ ను నమ్మి జియో,, బి. ఎస్.ఎన్. ఏల్.కస్టమర్లు ఎయిర్టెల్ కస్టమర్స్ గా కన్వెర్ట్ అయ్యారు.పరిగెత్తి పాలు త్రాగే కంటే నిలబడి నీళ్లు త్రాగితే మంచిది అని ఎయిర్టెల్ సిగ్నల్ నమ్మారు అయితే ప్రజల నమ్మకం వమ్ము చేస్తుంది ఎయిర్టెల్ యాజమాన్యం!దాదాపు పది రోజుల నుండి మెరపు తీగల వచ్చి మాయమై పోతు న్నట్లు ఉందికొన్ని రోజుల తరబడి కూడ సిగ్నల్ లేదు. మరల.ఎయిర్టెల్. బేలెన్స్,ఖరీదు వందలరూపాయిలు పై బడి ఉంది.సామాన్య ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఎయిర్టెల్ కస్టమర్స్ గా కన్వెర్ట్అయ్యారు.వారికి ఈ విషయం లోఎయిర్టెల్ యాజమాన్యంఏమి సమాధానం చెపుతారు. ఎవరైనా , వైద్యపరముగా,, అ త్యవసర, సమాచారం అందించాలి అనుకుంటే ఊరు వెలుపల కి వెళ్ళాలికదా!ఊరు దగ్గర సిగ్నల్ ఏర్పాటు చేశారు. సంబరపడిఎయిర్టెల్ కస్టమర్స్ గా మారితే, సిగ్నల్ సమస్య ప్రజల కు తీవ్ర ఇబ్బందిగా ఉంది. ఈ విషయం లో ప్రజలు అగ్రహం తో, , నిరాశ తో ఊగి పోతున్నారు యాజమాన్యం పై10రోజులుసరిగ్గా సిగ్నల్ లేనికొరత ఎలా తీర్చగలరు యాజమాన్యం.ఇన్నిరోజులు వెస్ట్ అయిన బేలన్స్ నష్టం ఎలా సంపూర్తి చేయగలరు. కస్టమర్స్ ఆగ్రహజ్వలాలు ఎలా చల్లార్చ గలరు. వెంటనే స్పందించి సిగ్నల్ సమస్య పరిస్కారం విధానఆలోచన చేసి ఇబ్బందిగా లేకుండ చేయాలనిప్రజలు డిమాండ్.మరల మరల ఇన్నిరోజులు సిగ్నల్ సమస్య తరుచు గా రాకుండ న్యాయం చెయ్యాలని కస్టమర్స్ కి ఇబ్బంది లేకుండా స్థిర మైన విధానం లో సిగ్నల్ ఉండే టట్లు. పరిస్కారం చెయ్యాలని. లేదంటే టౌవర్ పూర్తిగా తొలగించడం మంచిదిఅని గ్రామస్థులు డిమాండ్.యాజమాన్యంతగు జాగ్రత్త లు తీసుకో వాలని హెచ్చరిక!ప్రజలు పత్రికా ప్రకటన ద్వారా బావాలు వ్యక్తం.

## కదిరి లో విస్తృతస్థాయి నియోజకవర్గ బిజెపీ క్రియాశీల కార్యకర్తల సమావేశం



కదిరి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 10:-

గురువారం కదిరిలో విశృత స్థాయి క్రియాశీల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, జిల్లా ఇంచార్జ్ బాలకృష్ణ యాదవ్,బిజెవైయం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ కృష్ణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కదిరి మాజీ శాసనసభ్యులు ఎమ్ ఎస్ పార్థసారది,ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జి వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు,విధివిధానాల గురించి వివరిస్తూ రాబోయే కాలంలో పార్టీని ఎలా బలోపేతం చేయాలి అనే అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రొద్దం ఉత్తం రెడ్డి,తలుపుల గంగాధర్ మరియు పిటి ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్,కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామాల కేశవరెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా,వివిధ బాధ్యతలు కలిగిన రాష్ట్ర మరియు జిల్లా నాయకులు,తలుపుల మండల అధ్యక్షులు జి వెంకటేష్,గాండ్లపెంట మండల అధ్యక్షులు జి అశోక్ కుమార్,తనకల్లు మండల అధ్యక్షులు బాబు రెడ్డి,నల్లచెరువు మండల అధ్యక్షులు వేమ నారాయణ,ఎన్ పి కుంట మండల అధ్యక్షులు బాబ్జాన్,కదిరి రూరల్ అధ్యక్షులు వై రమేష్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే వారి సమస్యలు పరిష్కరించడం జరిగింది.

చిన్నమండెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10:-రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కానీ ప్రజల గురించి పట్టించుకునే నాధుడే లేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు నిరంతరం ప్రజాసేవకే తన సమయాన్ని కేటాయించి ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులమత, ప్రాంత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటికే తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకు పెన్షన్లు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ప్రభుత్వం ఏర్పడిన 9, నెలల కాలంలోనే నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల సుఖసంతోషాలు కోరే మన ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా

## బైరెడ్డిగారిపల్లెలో 16.80 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించిన మంత్రి

### అర్హులందరికీ పింఛన్లు, శాశ్వత మంచినీటి సమస్యకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరిన ప్రజలు





రామాపురం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారంరామాపురం మండలం బైరెడ్డిగారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి 16.80 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రామాపురం మండలంలో ప్రతివీధికి సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మండలాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఈ మండలంలో పలు సమస్యలు ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి సహకారంతో మండలాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రామాపురం మండలంలో అన్ని మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డిగారిపల్లె ప్రజలు రామాపురం మండలంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, శాశ్వత మంచినీటి సమస్యకు చర్యలు చేపట్టాలని మంత్రివర్యులను కోరారు. మరియు మండలంలో అర్హులైన వారందరికీ వికలాంగుల పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రివర్యులు రిబ్బన్ కట్ చేసి సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడుకోట కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన మంత్రి

### మంత్రికి పలు సమస్యలపై అర్జీలు సమర్పించిన బైరెడ్డిగారిపల్లె ప్రజలు



రామాపురం, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గురువారం రామాపురం మండలం, బయరెడ్డిగారిపల్లి సర్పంచ్ గడికోట కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు బైరెడ్డిగారి పల్లె అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు ఆయనతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులకు బైరెడ్డి గారి పల్లె ప్రజలు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ ఓపికగా విన్న మంత్రి అక్కడికక్కడ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రజల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కోటేవారి వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లె, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10:-

రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాత్రి లక్కీరెడ్డిపల్లి మండలం, చెంచర్ల గ్రామం నల్లగుట్లపల్లె టీడీపీ నాయకులు నాగార్జున నాయుడు కుమారుడు యస్వంత్ కుమార్ నాయుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాంప్రదాయబద్ధంగా వివాహం చేసుకొని ఒక్కటైన నూతన జంట నిండు నూరేళ్ళు, సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెళ్లి వారు గ్రామస్తులు భారీగా తరలివచ్చి మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోనంపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరిన ఆ గ్రామ ప్రజలు

లక్కిరెడ్డిపల్లె, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10:-

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాత్రి లక్కిరెడ్డిపల్లె పర్యటన సందర్భంగా కోనంపేట గ్రామ ప్రజలు తమ గ్రామానికి సిమెంటు రోడ్డు నిర్మించాలని మంత్రివర్యులకు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు వెంటనే స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

రామాపురం, సముద్రం న్యూస్ ఏప్రిల్ 10:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి రామాపురం మండలం, సుద్ధమల్ల గ్రామం, చింతలవాండ్లపల్లెలో శ్రీరామచంద్ర సీతా లక్ష్మణ,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో మంత్రికి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ సందర్భంగా రామాపురం మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గడుకోట కిరణ్ కుమార్ రెడ్డి, పరుగులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో వచ్చే జూన్ నుంచి రేషన్ షాపుల్లో రాగులను పంపిణీ

ఏపీలో వచ్చే జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో రాగులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా అందించనుంది. ప్రతి నెలా 20 కేజీల బియ్యం తీసుకునే కుటుంబం 2 కేజీల రాగులు కావాలంటే ఆ మేరకు బియ్యాన్ని మినహాయిస్తారు. ఇందుకు ఏటా 25వేల మెట్రిక్ టన్నుల రాగులు అవసరమవుతాయని అంచనా. ఆ మేరకు రాగుల సేకరణకు టెండర్ జారీ చేసింది.

## రేపు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జయప్రదం చేయండి, టీడీపీ నేతలు





జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 10,ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలంలోని రేపు అనగా ఏప్రిల్ 11, సాయంత్రం 5 గంటల నుంచి అశ్వారావుపేట రోడ్డులోని ఆలపాటి గంగాభవాని కల్యాణ మండపంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు, ఈకార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మరియు ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే జీవిత విశేషాలు తెలియజేయడంతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే లకు ఘన సన్మానం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమనికి కూటమి పార్టీలైన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు పూలే సిద్ధాంత అభిమానులు హాజరవ్వాలని కోరారు, దీనికి సంబంధించి సన్నాహక సమావేశం స్థానిక టౌన్ హాల్ నందు ఏర్పాటు చేశారు, అనంతరం ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా నేతలంతా కలిసి కేక్ కట్ చేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా జరిపారు. ఫోన్లో ఎంపీ మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, పరిమి సత్యనారాయణ, సూర్య కాలేజీ ప్రిన్సిపాల్ ఈ.యస్.సి. హెచ్. శ్రీనివాస్, నంబూరి రామచంద్రరాజు, తూటికుంట రాము, కొండ్రెడ్డి కిషోర్, మానికల నాగేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, బొబ్బర రాజ్ పాల్, ఆలపాటి రాము, బూసా సత్యనారాయణ, తూటికుంట దుర్గారావు, సత్యనారాయణ యాదవ్, బలుసు కిరణ్, బుల్లియ్య, పులపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమం సందర్శించిన టీ.డి.పి, ఎన్. ఆర్. ఐ. అధ్యక్షులు షేక్ రషీదా బేగం





ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ఏప్రిల్ 10 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై - హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె నుండి 2.5 కి. మీ.. పాపిరెడ్డి పల్లె సమీపంలో అప్పారావు సర్కిల్ కాశి నగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం అకస్మికంగా సందర్శించిన ఉమెన్స్ త్రైవ్ ఏ.పీ ఫౌండర్ షేక్ రషీదా బేగం బృందం ఉన్నఫలంగా09-04-25 న రాత్రి 9 గంటల ప్రాంతంలొ ఉమెన్స్ త్రైవ్ఏపీ ఫౌండర్, కడప జిల్లా కడప అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిరెడ్డి స్నేహితురాలు ఉమెన్స్ త్రైవ్ ఏ.పీ ఫౌండర్ షేక్ రషీదా బేగం వారు మహిళలను వృద్ధపురుషులను చిన్నారులను ఆప్యాయంగా పలకరించి ప్రతి ఒక్కరికి ఆరోగ్య సలహా సూచనలు అందించి ఆశ్రమంలో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరికి ఒక్కొక్కరికి స్వయంగా వారి చేతుల మీదుగా నగదు సహాయం ఒక్కొక్కరికి ఒక్కొక్కరికి స్వయంగా అందజేశారు ఆశ్రమంలో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరికి స్నానం చేయుటకు సబ్బులు కొనుగోలు చేసుకొనుటకు మరియు వారి ఆరోగ్యకరమైన చిన్న అవసరాలకు నగదును ఉపయోగించుకోవాలని అందరికీ నగదు సహాయం అందించారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఎన్ . ఆర్.ఐ,ప్రాంతం నుండి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించుటకు క్రమం తప్పకుండా వస్తానని అన్ని ప్రాంతాలలో మహిళలు అభివృద్ధి చెందుటకు అవగాహన శిబిరాలు వైద్య శిబిరాలు ఆన్లైన్ శిక్షణ కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఫౌండర్, షేక్ రషీదాబేగం వారు అందరికీ సంవత్సరానికి ఒకసారి నూతన వస్త్రాలు అందిస్తానని భరోసా ఇచ్చారు వీరి వెంట ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఫౌండేషన్ కో ఫౌండర్ రాధా, మరియు డైరెక్టర్లు, అశ్విని, ఎస్. ఆర్ దేవి, ప్రసన్నలక్ష్మి, సంఘ సేవకులు సలావుద్దీన్ , ఇండియన్ ముస్లిమ్స్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలీ షేర్ న్యామ్ మతుల్లా ఫౌండర్ రషీదా గారి సోదరి, సోదరీమణులు ఆకస్మిక సందర్శనలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ పుట్టా. మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 10,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెం గ్రాములో కొయ్యలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఆధ్వర్యంలో యువ నాయకులు, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆంధ్ర హాస్పిటల్స్ వారిచే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం.శ్రీనివాసులు పాల్గొని వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది క్యాంపులో పాల్గొన్న ప్రజలకు సుమారు 200 మందికి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరిగింది అనంతరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. అభిమానులు కార్యకర్తలు మధ్య పుట్ట మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేసే స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లి రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పారేపల్లి వీరస్వామి, మాజీ డిసిసిబి డైరెక్టర్ పారేపల్లి సత్యనారాయణ , పరిమి. రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, మహిళ రాష్ట్ర కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి, మండల మహిళ అధ్యక్షురాలు ఆకుల అరుణ, మహిళ మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రమాదేవి, గ్రామ కమిటీ అధ్యక్షులు జేష్ఠ రామకృష్ణ, కొండ్రెడ్డి పూర్ణ, కంకిపాటి బాబురావు, నక్క రవి, జెట్టిబొయిన వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ రాంబాబు, సుదగాని సత్యనారాయణ, పారేపల్లి శ్రీను, ఉప్పటి వెంకట్రావు, నల్లూరి గోపి, అల్లం నారాయణరావు, తొంట దుర్గాప్రసాద్,యానమదల ప్రసాద్ జనసేన నాయకులు మధుతేజ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యోగ విభాగం జాయింట్ సెక్రటరీగా ధీరావత్ తావుర్య నాయక్ ఎన్నిక

### రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం.

దామరచర్ల మండలం.ఏప్రిల్ 10.(జనసముద్రం న్యూస్):తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మండల పరిధిలోని మంగళ్ దుబ్బ తండా కు చెందిన గెస్టర్డ్ హెడ్మాస్టర్ ధీరావత్ తావూర్య నాయక్ నియమితులయ్యారు,ఇట్టి సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు తనవంతుగా నిర్వహిస్తున్నానని వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తానని అన్నారు,గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం సంతోషకరంగా ఉందని ఈ ఎన్నికకు సహకరించిన గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,రామావత్ జవహర్ నాయక్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ అఖిల్ నాయక్,నరేష్ నాయక్,కోటి నాయక్,ముని నాయక్ పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ నేతకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్,పామిడి టీడీపీ సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10 ( పామిడి)పామిడి పట్టణం లో ఉన్న తెదేపా ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇంచార్జి వడ్డె శివకుమార్ మరణించిన విషయం తెలుసుకున్న గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేంద్ర గౌడ్ పామిడి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని శివ మృత దేహాన్ని సందర్శించి ప్రమాద మరియు ఆరోగ్య పరిస్థితిలు కుటుంబ సభ్యులను మరియు తెదేపా నేతలను అడిగి తెలుసుకోని, శివ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ప్రతిపక్షంలో పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు,అభివృద్ధికి కృషిచేసిన వ్యక్తి కోల్పోవడం తెదేపా తీరంలోని పేర్కొన్నారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుఈ కార్యక్రమం లో పామిడి పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ ఎం.హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వై.యు. రామాంజనేయులు పామిడి పట్టణ తెదేపా అధ్యక్షులు జింకల రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జ్ మాధవ, 3వ వార్డు తెదేపా ఇన్చార్జ్ సూరి,డాబా,రామాంజినేయులు,బూత్ ఇంచార్జ్ మస్తాన్, 9వ వార్డు ఇన్చార్జ్ బి. శివ, బూత్ ఇంచార్జ్ దూద్ పిరా,యుగంధర్, షేక్షావలి మరియు పామిడి పట్టణం,వార్డు తెదేపా శ్రేణులు నివాళులర్పించారు.



## గౌరవనీయులు ఏలూరు

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 10

లింగపాలెం మండలం రంగాపురం సత్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ జిల్లా.అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు రాష్ట్ర సెక్రెటరీ కొప్పాక సత్యనారాయణ నియోజకవర్గం సాధికార కమిటీ అధ్యక్షుడు నందిగామ వెంకటసుబ్బారావు జిల్లా సెక్రెటరీ కొప్పాక సత్యనారాయణ జిల్లావైస్ ప్రెసిడెంట్ ఆచంట శ్రీనివాసరావు గారు కొప్పెర్ల సత్యనారాయణ చెడే నాగరాజు వెంకటచలం నాని కొప్పాక శ్రీనివాసరావు నందిగా మల్లికార్జునరావు బొండాడ సత్యనారాయణ నాగబాబు ప్రవీణ్ అరిగెల వేణుగోపాలరావు సత్యనారాయణ మురళి కిషోర్ నగరం కొండ.అభి బాలు నాగరాజు చందర్లపాటి వెంకటేశ్వర్లు మధు కొక్కిరపాటి కృష్ణ అరిగెల సత్యనారాయణ మరి కొంతమంది నాయి బ్రాహ్మణ సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పాపిరెడ్డి పల్లెలో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరం పాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామంలో విద్యుత్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు అందులో భాగంగా విద్యుత్ ఉన్నతాధికారి డి. ఇ, మధు లత ,మరియు ఏ.ఇ రవికుమార్, ఏ.ఇ వీరాంజ నేయులు రెడ్డి, మరియు వారి బృందం తనిఖీలలో పాల్గొన్నారు.

## నేడు, రేపు సేవా పురస్కార అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

### జీవనజ్యోతి ఆనంద నిలయం వార్షికోత్సవం డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ జయంతి సందర్భంగా 14-04-2025



ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం చెన్నై ముంబైహైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె, శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు స్వయంగా లేదా మొబైల్ వాట్సప్ ద్వారా క్రింద తెలుపబడిన నంబర్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కలదు ముఖ్య గమనిక:-కనీసం 2, సంవత్సరాలు తక్కువ లేకుండా జర్నలిస్టు వృత్తిలో విలేకరులుగా ఎలాంటి జీత భత్యం లేకుండా పాత్రికేయులుగా కొనసాగుతున్న పాత్రికేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కలదు అలాగే సేవా కార్యక్రమాలలో కనీసం రెండు సంవత్సరాలకు తక్కువ లేకుండా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సమాజ సేవకులు దరఖాస్తు చేసుకోగలరు ప్రభుత్వం ద్వారా చాలీచాలని జీతభత్యాలతో వారి వృత్తిని కొనసాగిస్తున్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జి ఎన్ ఎమ్ లు, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలలలో విద్యాబోధకులుగా పనిచేస్తున్న వారు సమాజ సేవకులు దరఖాస్తు చేసుకోగలరు రెండు రోజులు మాత్రమే దరఖాస్తుకు అవకాశంఅర్హులైన ప్రతి ఒక్కరికి అవార్డు ప్రధానం చేస్తూ, ప్రశంసా పత్రం అందిస్తూ, శాలువాతో సన్మానం జరుగుతుంది మహిళా శక్తి ఆర్గనైజేషన్ జాతీయ చైర్మన్ %ఉ% జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవ అధ్యక్షులు ఎర్రెద్దుల అరుణ రెడ్డి మరి కొంతమంది ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు మరియు ప్రశంస పత్రాలు మరియు సన్మాన కార్యక్రమంలో జరుగుతుంది. దరఖాస్తుకు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755,9030068619, ముఖ్య గమనిక:-11-04-25 నుండి 12-04-25 రెండు రోజులు మాత్రమే అవకాశం కలదు



## బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ కి ఘనంగా జన్మదిన వేడుకలు

కదిరి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 10:-

బిజెపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ జన్మదిన సందర్భంగా గురువారం బిజెపి కదిరి పట్టణ అధ్యక్షులు ఫీట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలో మాజీ శాసనసభ్యులు ఎం ఎస్ పార్థసారథి,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ,జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామల కేశవరెడ్డి,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా గారు,విడగొట్టు అశోక్ కుమార్,కృష్ణవేణమ్మ, రిహానా మరియు కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# యదేచ్ఛగా రేషన్ అక్రమ రవాణా కొనసాగుతుంటే నిద్రలో జోగుతున్న అధికారులు









పల్నాడు :- పల్నాడు జిల్లాలో రేషన్ మాఫియా అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంటే నిద్రలో జోగుతున్న అధికారులుతక్కువ ధరకు కొన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న రేషన్ లబ్ధిదారుల నుంచి సేకరించి క్వింటాళ్లుగా విక్రయిస్తున్న మాఫియా యదేచ్ఛగా ఎల్లలు దాటి తరలిస్తున్న రేషన్ కేసులతో సరిపెడుతుండడంతో మళ్లీ అదే దందా పీడీ యాక్ట్ కు అవకాశం ఉన్న దృష్టి సారించిన అధికారులు పక్కనే నెల్లూరు కాకినాడ పోర్టులు దగ్గరగా ఉండటంతో ఇక్కడ తక్కువ ధరకు కొని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు ఇక్కడ ఒక్కొక్క కుటుంబం నుంచి కిలోల లెక్కన కొనుగోలు చేసి కింటాళ్ళ లెక్కన బయట విక్రయిస్తున్నారు అడ్డుకోవలసిన అధికారులు అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు తప్ప లోతుగా దర్యాప్తు చేయడం లేదని ఆరోపణలు ప్రజా పంపిణీ బియ్యం పక్కదారి పడుతుంది కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత కొన్ని నెలలు వరకు సైలెంట్ గా ఉన్న రేషన్ బియ్యం వ్యాపారులు ఇప్పుడు అక్రమ బియ్యం రవాణాకు తెర లేపారు ప్రజా ప్రతినిధులు అధికారుల అండదం దలతో వ్యవహారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది రేషన్ బియ్యం సేకరణకు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలుగా పని చేస్తున్న చైన్ సిస్టంలా పనిచేస్తూ ఒకరి నుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తు న్నారు. వారినే పెద్ద మొత్తంలో సేకరించి రైస్ మిల్లులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కిలో బియ్యానికి 30 రూపాయలు వరకు కమిషన్ మిగులుతు న్నదంతో చాలామంది దీన్ని వృత్తిగా మలుచుకు న్నారు నిత్యం రవాణా జరుగుతూనే ఉంది ఎప్పుడో ఒకసారి పట్టుబడటం గమనర్హం రేషన్ రవాణా ఎలా గురజాల మరియు పెదకూరపాడు సత్తెనపల్లి విను కొండ నియోజకవర్గాలలోగురజాల దాచేపల్లి మాచవరం కారంపూడి పెదకూరపాడు అమరావతి అచ్చంపేట క్రోసూరు బెల్లంకొండ రాజుపాలెం బొల్లాపల్లి తదితర గ్రామాలలో రేషన్ బియ్యం ఆటోలు మరియు డీసీఎం వాహనాల ద్వారా రాత్రి వేళల్లో రైస్ మిల్లులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇటు పోలీసు శాఖ నిఘా రాత్రి వేళలో లేకపోవడంతో రేషన్ వ్యాపారులకు సువర్ణ అవకాశంగా మారిందని చెప్పవచ్చు ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని తినేందుకు చాలా మంది ఇష్టపడటం లేదు వీటిని వదిలి బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం కొను కుంటున్నారు ఇంట్లో రేషన్ బియ్యం తినడం లేదని కొంతమంది విక్రయిస్తూ సగటు కిలోకి 10 నుండి 21 రూపాయలు చొప్పున దళారులకు ఇతరులకు అమ్ముతున్నారు.పరిణామాలను పరిశీలిస్తే ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు జిల్లాల్లోని నియోజ కవర్గంలో తదితర గ్రామాల్లో మరియు మండలాల్లో రేషన్ దందా జోరుగా కొనసాగుతుంది ఆయా మండలాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ఇక్కడ బియ్యం పక్క దేశాలలో మంచి డిమాండ్ ఉండటంతో కొంతమంది ఇదే పనిగా పెట్టుకుని బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారు ఇక్కడ కిలో 10 రూపాయల నుంచి 21రూపాయల వరకు కొని అక్కడ కిలో ? 50నుండి 100 రూపాయలు వరకు అమ్ముకుంటున్నారు ఈ దందా ప్రతినెల మూడో తారీకు మొదలయ్యి 21వ తారీకు వరకు ప్రతినిత్యం రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలు బొలెరోలు,ఆటోలు, రేషన్ బియ్యం అక్రమంగా తరలించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారుపక్క రాష్ట్రంలో కొన్ని మండలాల్లోంచి రైళ్ల ద్వారా బియ్యాన్ని చేర్చుతో సొమ్ము చేసుకుంటున్నారు సంబంధిత అధికారులు తరచూ దాడులు చేస్తున్న అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు కొంతమంది రేషన్ ఇచ్చే డీలర్ల వద్ద నుంచి బియ్యాన్ని సేకరిస్తున్నట్లు సమాచారం డీలర్ల బియ్యం పంపిణీ చేస్తూ నా సమయంలోనే దళారులు లబ్ధిదారుల నుంచి అక్కడే కొనుగోలు చేస్తున్నారు కొంతమంది రేషన్ డీలర్లు దళారులతో చేతులు కలిపి ఈ వ్యవహారం నిర్వహిస్తున్నట్లు సమాచారం డీలర్లు బయటికి రాకుండా ఉండేందుకు దళారుల చేత బియ్యాన్ని సేకరించి వచ్చిన ఆదాయంలో సమంగా పంచుకుంటున్నారని బాహాటంగానే ఆరోపణలు ఉన్నాయి తూ తూ మంత్రముగా దర్యాప్తు జిల్లాలో రోజుల వ్యవధిలోనే అధికారులు అక్రమంగా నిల్వ ఉంచి తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న వాటి మూలాల్లోకి మాత్రం వెళ్లడం లేదు పట్టుబడిన వ్యక్తులు ఎక్కడి నుంచి వాటిని సేకరించారు ఎన్ని నెలల నుంచి వ్యాపారం సాగుతుంది తదితర అంశాలపై లోతుగా దర్యాప్తు జరగకపోవడం వల్లనే కేసులు నమోదైన మళ్లీ ఇదే దందా సాగిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు బియ్యం అక్రమ రవాణా పై లోతుగా విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు

# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు.. పట్టించుకోని అధికారులు

### పల్నాడు జిల్లా. పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీ ఒకటి

### గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు.. పట్టించుకోని అధికారులు..



పల్నాడు జిల్లాలో పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీకొకటి వెలుస్తున్నాయి. మద్యం విక్రయితలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండటంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయి. నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా, కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా పోతుంది. దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతోంది. పల్నాడు జిల్లాలోని ప్రతి మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ఒకటి నుంచి రెండు బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఎనీ టైం మద్యం..గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపుల సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లోని కూలి పనులకు వెళ్లే పేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. పల్నాడు జిల్లా ప్రతి నియోజకవర్గ పరిధిలో వైన్స్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్‌పై ఎంఆర్పీ రేటు కంటే రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.పట్టించుకోని అధికారులు..గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హోటళ్లు, కిరాణా షాపులు బెల్ట్ షాపులు గా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికీ గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.నిషేధం బుట్టదాఖలు..గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడం తో పాటు కుటుంబాలు అప్పుల కోరల్లో చిక్కుకోవడం,గొడవలు వంటి సంఘటనలు చోటు, చేసుకోవడంతో పల్నాడు జిల్లా మండలంలోని ప్రతి గ్రామాల్లో మద్యం నిషేధిస్తూ గ్రామస్తులంతా తీర్మానించారు. సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. ఎక్సైజ్ అధికారులు నిషేధిత గ్రామాల వైపు చూసిచూడనట్లు వ్యవహరించడంతో మూడు నెలల్లోనే మద్యం అమ్మకాలు పునఃప్రారంభమవడంతో నిషేధ తీర్మానాలు బుట్ట దాఖలయ్యాయి.నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

## మంత్రి కొల్లు రవీంద్ర కు ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 10:-

అనంతపురం జిల్లాకు విచ్చేసిన మైన్స్,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంత శివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డు లో ఉన్న మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు కుటుంబ సభ్యులు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్య రాణి దంపతులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.పల్లె నివాసానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు శాలువా కప్పి సన్మానించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో తే నీరు సేవించారు.అనంతపురం,సత్యసాయి జిల్లా రాజకీయాలు,అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొల్లు రవీంద్ర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం పల్లె సింధూర కుటుంబ సభ్యులతో మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా ఫోటోలు తీయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,సింగనమల నియోజకవర్గ త్రి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి,శ్రీధర్ చౌదరి,శ్రీరామ్ రెడ్డి,వెంకటప్ప,రాయల్ మురళీ, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

### పార్టీకి కార్యకర్తలే అసలైన బలం ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలి

### బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ..



గోరంట్ల,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 10:-గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) బలోపేతం చేసేందుకు కమిటీల నిర్మాణం అత్యవసరమని మంత్రి సవితమ్మ అన్నారు.గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ,నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారధుల నియామకం ఎంత ముఖ్యమో వివరించారు.ఏప్రిల్ 15వ తేదీ లోపు కుటుంబ సాధికార సారధుల నియామకం పూర్తి చేయాలని అని తెలిపారు.పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయికి వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని సవితమ్మ అన్నారు.పార్టీకి కార్యకర్తలే అసలైన బలం.స్థానికంగా టిడిపి మరింత బలోపేతం కావాలంటే,ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలి.ప్రతి గ్రామంలోనూ,ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు.కుటుంబ సాధికార సారధుల నియామకం ద్వారా గ్రామ స్థాయిలో మరింత బలమైన నేతలను సమకూర్చు కోవాలన్నారు.ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని,ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సవితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ బస్ అద్దాలు పగులగొట్టిన స్కూల్ విద్యార్థులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, దుర్గి.

ఆర్టీసీ బస్ అద్దం విద్యార్థులు పగులగొట్టిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లోని మాచర్ల రోడ్ లో ఉన్న మోడల్ స్కూల్ లో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే మాచర్ల నుండి పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు మీదుగా ప్రతి రోజూ దుర్గి లోని ఏపీ మోడల్ స్కూల్ కి రెండు ట్రిప్పులు మాచర్ల ఆర్టీసీ డిపో వారు నడుపుతున్నారు. రోజు మాదిరిగానే స్కూల్ వద్దకు వచ్చిన మధ్యాహ్నం ట్రిప్ లో స్కూల్ విద్యార్థులు ఎక్కి వారి ఎకిలి చేష్టలతో బస్ వెనుక ఉన్న పెద్ద అద్దానికి రాయి వేయటం తో అద్దం పూర్తిగా పగిలిపోయింది. దీంతో బస్ స్టాప్ వెళ్లి స్కూల్ యాజమాన్యం కి విషయం తెలుపగా వారు వచ్చి చూసి విద్యార్థులను మందలించి, విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి నష్టపరిహారం చెల్లిస్తామని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ సుధారాణి కి హామీ ఇవ్వడం జరిగింది. దీనిపై ప్రిన్సిపాల్ నీ వివరణ కోరగా నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పటం జరిగింది.



## రాష్ట్ర డీజీపీ నీ కలిసిన మాచర్ల ఎమ్మెల్యే

### ఎన్నికల సమయం లో జరిగిన అల్లర్లో పాల్గొన్న నిందితుల పై చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర డిజిపి కి విన్నపం

పల్నాటి బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 10.మాచర్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న తోట చంద్రయ్య సిఐడి దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి నిందితులకు శిక్షపడేలా చేయాలని అలాగే గత ప్రభుత్వంలో పిన్నెల్లి సోదరుల ఆధ్వర్యంలో జరిగిన డిసెంబర్ 16 గొడవలకు సంబంధించి మరియు ఎన్నికల సమయంలో రెంటాల, పాల్వాయి గేటు, కండ్లగుంట, కేపీ గూడెం, కారంపూడిలో జరిగిన అల్లర్లలో పాల్గొన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ గారిని కోరడం జరిగింది.

## కారంపూడి లో పొగాకు వ్యాపారి ఖాతా నుంచి రూ. 55 వేలు స్వాహా చేసిన సైబర్ నేరగాళ్లు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, కారంపూడి.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడికి చెందిన పొగాకు వ్యాపారి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు బుధవారం రూ. 55 వేలు స్వాహా చేశారు. వ్యాపారికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి, ఎస్బీఐ బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, మీ క్రెడిట్ కార్డు వాడకంలో లేనందున బ్లాక్ చేస్తున్నట్లు చెప్పారు. వారి మాటలు నమ్మి ఓటీపీ, కార్డు నెంబర్లను సైబర్ నేరగాళ్లకు అందించాడు.తన బ్యాంకు ఖాతా నుంచి 55 వేలు డ్రా అయినట్లు చరవాణికి మెసేజ్ రావడంతో మోసాన్ని గుర్తించాడు...




## రైతులు తరఫున పోరాటం చేసిన వ్యక్తి.

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ జన్మదిన వేడుకలు.

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల టిడిపి అధ్యక్షులు.. గరిమళ్ళ చలపతిరావు.

లింగపాలెం, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10 లింగపాలెం మండల ప్రధాన సెంటర్లో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం లింగపాలెం మండల టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలపతిరావు మాట్లాడుతూ రైతుల తరఫున పార్లమెంటులో మాట్లాడి ,రైతులకు తెలంగాణ రాష్ట్రంతో పాటు డెల్టా రైతులకు మద్దతు ధర కల్పించాలని పోరాడిన వ్యక్తి పుట్టా మహేష్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు, మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, యువ నాయకులు నందిగాం సీతారాం తిలక్, నాయకులు చెరువుగట్టు రామ్మోహన్రావు, గజ్జ వెంకటేశ్వరరావు, చెన్ను శ్రీనివాస్, పిల్లల శ్రీనివాస్, తాడేపల్లి దాసు బాబు, అసిలేటి అజయ్, పఠాన్ వలీ, మాదాసి కృష్ణ, పంది మహేష్, బొంతు శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు

## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 10



ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో టి.నర్సాపురం మండలం టి .నర్సాపురం , మధ్యన్నపువారి గూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు మరియు బెల్ట్ షాపులు, ఎక్సైజ్ నేరములు కొరకు , దాడులు నిర్వహించగా టి.నర్సాపురం గ్రామము కు చెందిన దేవరపల్లి తులసి గంగాధరరావు, మరియు మద్యాన్నపువారిగూడెం గ్రామము కు చెందిన రాజనాల సూర్య చంద్రం అను ఇద్దరు వ్యక్తులు వారి పాన్ షాపు లలో పబ్లిక్ ప్రదేశము లో మద్యం సేవించు చున్న నేరంలో (4) 180ml పరిమాణం గల బాటిల్ లో లూజుగా ఉన్న మద్యం సీసాలను స్వాధీన పరచుకొని , వారిరువురి పై కేసు నమోదు చేయడమైనది!అలాగే పాత నాటు సారాయి కేసులో పరారీ నిందితుడు అయిన టి .నర్సాపురం మండలం లో, తిరుమలదేవిపేట గ్రామము నకు చెందిన అబ్బదాసరి సత్యనారాయణ ను ఈ రోజు అదుపులో తీసుకొని చింతలపూడి కోర్టు మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచి రిమాండ్ విధించడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు , అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

## బీ.ఆర్.యస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- ఆరు గ్యారెంటీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది**

**- హస్తం పాలనలో చితికి పోతున్న యావత్ తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు**

**- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు**

**- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, గురువారం, మార్చి 10:- మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తనభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు బోనకల్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. గురువారం నాడు బొనకల్ మండల పార్టీ ఆద్వర్యం లో రావినూతల గ్రామంలో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతూ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో పూర్తిగా విపలం అయిందని ఆయన పేర్కొన్నారు. హస్తం పాలనలో చితికి పోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు బరోసా విషయం లో మాయ మాటలు చెపుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బీ.ఆర్.యస్ పార్టీ రజతోత్సవ సభలో మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ కొండ, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, రావినూతల మాజీ సర్పంచ్ ఉపేంద్ర మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థుల కు ఆలివ్ మిఠాయి దొరరాజు అందిస్తున్న సేవలు అభినందనీయం. ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11



కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్న 10 వ తరగతి విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వారికి ఆలివ్ మిఠాయి దొరరాజు 1 లక్ష రూపాయలు ఎంత మందికి వస్తె అంత మందికి అందించడం జరుగుతుంది..అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతి లో అందించడానికి .బాగా చదవండి లక్ష రూపాయలు గెలవండి అనే కర పత్రాన్ని ఎం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు చేత ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆలివ్ మిఠాయి దొరరాజు పిల్లల లో ఒక మోటివేషన్ తీసుకువచ్చి వారి భవిష్యత్ కు భరోసా ఇవ్వడమే కాకుండా ప్రతి సంవత్సరం వారి తల్లి తండ్రులతో ఉపాధ్యాయుల తో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారిలో ఒక నూతన ఉత్సాహం నింపుతున్నారు అని కొనియాడారు.ఈ సందర్భంగా దొర రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి విద్యార్థులు కు ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు జూమ్ మీటింగ్ ద్వారా నిపుణులు అయిన వారితో విద్యార్థులు కు ఉండే సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపడం. పదవ తరగతి తర్వాత వారు ఎటువంటి కోర్సులు తీసుకోవాలి స్ట్రాటజీ ఏమిటి, టైం మేనేజ్మెంట్ వంటి వాటికి నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## శాతవాహన కాలనీలో డ్రైనేజ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్నె శ్రీనివాసరావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి పల్లెవాన్ని ఏప్రిల్ 11

కూకట్పల్లి పరిధిలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హె చ్ ఎం టి శాతవాహన కాలనీ లో జరుగుతున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ఇరిగేషన్ విభాగం, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ వారి విజ్ఞప్తి మేరకు అన్ని విభాగాలతో కలసి కాలనీ లో పర్యటించి డ్రైనేజ్ లైన్ పనులను లెవెల్ కలిసెల చూడాలని, అలానే చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్ ను తెప్పించి చెరువులో మందు చెల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్ ను చెరువులు లో వేసి, ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు చెప్పడం జరిగింది అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చి దిద్దుతా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్ అమృత్ నగర్ తండాలో పర్యటించిన ఎమ్మెల్యే కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11



కూకట్పల్లి నియోజకవర్గంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండాలో స్థానిక తండావాసులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సతీష్ గౌడ్ సమస్యలపై చర్చించడం జరిగింది అందులో భాగంగా అమృత్ నగర్ తండా లో నివసించే నివాసితులు 127 డబల్ బెడ్ రూములకు కాను 69 మందికి డబల్ బెడ్రూంలో మంజూరైనవి మిగతా 58 మందికి కూడా డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించినట్టయితే మేము సుఖమైన జీవితం గడపడానికి ఆస్కారం ఉంటుంది దయతలిచి మాకు డబల్ బెడ్ రూమ్ 58 గృహస్తులకు ఇప్పించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలపై చిత్త శుద్ధితో డబల్ బెడ్రూంలు పేద ప్రజలకు లక్కీ డిప్ ద్వారామంజూరు చేయడం జరిగింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అటువంటి చర్యలు ఏమి తీసుకోకుండా కాలయాపన సాగిస్తుంది అతి త్వరలో జిహెచ్ఎంసి కమిషనర్ తో మాట్లాడి డబల్ బెడ్ రూమ్ ఇప్పించే చర్యలు తీసుకుంటానని అక్కడి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అమృత్ నగర్ తండా వాసులు నాయకుడు కూడా నాయక్, ముత్య నాయక్ మోహన్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచి బిక్షపతి సుదర్శన్ రెడ్డి వీరేశం బాగయ్య శేఖర్ గట్ల పాల్గొనడం జరిగింది



## నేడు 11-10- 2025 జరగవలసిన డిగ్రీ పరీక్షలు బహిష్కరణ

### ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిం

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరములుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వలన 2వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరగవలసిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించిన విషయం తెలిసినదే. అయినప్పటికీ నేటి వరకు కూడా ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం ఇచ్చినారు. తీయరి పరీక్షలను ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేవరకు నడపలేము అని భవనాల అద్దె చెల్లించే పరిస్థితి లేదని భవన యజమానులు కళాశాలలకు అద్దె చెల్లించలేదని తాళాలు వేసుకుంటున్నారు. ఇప్పుడున్న ఈ సంక్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేవరకు కళాశాలలో నడపలేమని అన్నారు. 11-04-2025 న జరగవలసిన డిగ్రీ థియరీ పరీక్షలు బహిష్కరిస్తున్నామని మహాత్మా గాంధీ యూనివర్సిటి పరిధిలో జరగవలసిన 1వ 3వ 5వ సప్లమెంటరీ పరీక్షలు మరియు 2వ 4వ 6వ రెగ్యులర్ పరీక్షలను మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.

## కొడంగల్ పట్టణంలోని అంబెడ్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి.




కొడంగల్ మండల్ ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్.
ఎస్కే.గుల్షన్, ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షులు. ప్రభుత్వం ఇటీవలే కొడంగల్ మున్సిపల్ అభివృద్ధి లో భాగంగా ఇరుకుగా ఉన్న అంబెడ్కర్, వినాయక చౌరస్తాల విస్తరణ కు నిధులు మంజూర్ చేసినా..పనులు మాత్రం చేపట్టక పోవడం దురదృష్టకరం. సిరిసిల్ల, గజ్వెల్ కు దీటుగా కొడంగల్ ను అభివృద్ధి చేస్తామనే హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయి. కొడంగల్ ఎమ్మెల్యే గా గెలుపొందిన రేవంత్ రెడ్డి సీఎం హొదాలో ఉండటంతో అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్రజలు అభివృద్ధి జరుగుతుందా..? లేదా..? అనే సందేహంతో ఉన్నారు. అంబేద్కర్ చౌరస్తా ను విస్తరిస్తమని అధికారులు చెప్పినా అందుకు భిన్నంగా ప్రస్తుతం ఉన్న చౌరస్తాలోనే నామ మాత్రపు పనులు చేస్తుండటంతో.. అభివృద్ధి అంటే ఇదేనా..? అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా జరగని అభివృద్ధి ఇప్పుడైనా జరుగుతుందో.. లేదోననే సందిగ్ధంలో ఉన్నారు. అంబేద్కర్, వినాయక చౌరస్తాల్లో వాహన దారులు ప్రతీ రోజు నరక యాతన పడాల్సిన దుస్థితి నెలకొంది. ఇక వినాయక చారస్తా పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ఓ వాహనం వస్తుంటే మరో వాహనం అక్కడే ఆగాల్సిందే. ఇప్పటికైనా అంబెద్కర్, వినాయక చౌరస్తా విస్తరణ పనులు చేపట్టాలి. అభివృద్ధి పనుల్లో వెనకడుగు వేయడం సరైంది కాదు.

## పట్టణంలోని వివిధ పబ్లిక్ రీడింగ్ హాళ్లను సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి




జనసముద్రం న్యూస్ జిల్లా
పట్టణంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారితో పాత జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని మరియు సింగన్నగూడెం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నీ పబ్లిక్ రీడింగ్ రూమ్స్ సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను వార్డు సభ్యులతో అడిగి తెలుసుకొని అక్కడున్న సమస్యలను వెంటనే పరిష్కరించారు
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్ గారు మరియు భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ 10వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అమానతుల్లా అరాల రాజశేఖర్ రెడ్డి సర్వేశం పిన్నింటి బలరాం రెడ్డి కవిత రాజు పాలడుగు శేఖర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేయడానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, అమరావతి.
స్పెషల్ కోర్టు ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయడానికి ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర స్థాయి కమిటీకి చైర్మన్ గా చీఫ్ సెక్రటరీ వ్యవహరించనున్నారు.

**జిల్లా స్థాయి కమిటీలు విధులు:**
అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కడ ఉన్నాయో పరిశీలించాలి.
సంబంధిత సబ్ రిజిస్ట్రార్ల నుండి భూముల విలువ సేకరించాలి. అధీకృత సంస్థల నుండి సరసమైన మార్కెట్ ధర సేకరించాలి. అగ్రిగోల్డ్ భూములు రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయాలి.

## నేడు మాచర్ల లో జరుగనున్న జ్యోతిరావు పూలే 99వ జయంతి కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, మాచర్ల.
నేడు ఉదయం 10 గంటలకి మహా త్మ జ్యోతిరావు పూలే 99వ జన్మదినోత్సవ సందర్భంగా మాచర్ల పట్టణము నందు అన్న క్యాంటీన్ ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కావున నియోజకవర్గ బీసీ కుటుంబ సభ్యులందరూ తప్పక హాజరు కావలసిందిగా
మాచర్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు రజక కోరుతున్నారు.

## మహిళా భవన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే:

### మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి:

జనసముద్రం న్యూస్, జైపూర్ ఏప్రిల్ 10:
జైపూర్ మండలంలో గురువారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నట్టు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు హామీని నిలబెట్టుకుని ముందుకు వెళ్తున్నట్టు, కుందారంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభించారు, గ్రేస్ ఆర్మీ ఉద్యోగి మీనాక్షి , మేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా విశ్వంభర్ రెడ్డి, కుందారంమాజీ ఎంపిటిసి రవి, పాల్గొన్నారు




## నూతన మద్యం డిపో ను ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు పలువురు మంత్రులు,ఎమ్మెల్యే లు,మరియు జాయింట్ కలెక్టర్

గోరంట్ల,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 10:-
శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన మద్యం డిపో ను ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,రాష్ట్ర బి.సి.సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎక్సైజ్ ప్రిన్సిపల్ కమిషనర్ ఆర్ కే మీనా,డైరెక్టర్ నిశాంత్ కుమార్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ శర్మ ,జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్.పాలసముద్రం ఐ యల్ ఏం ఎల్ఏ డిపో ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర కు,ఎమ్మెల్యే లకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితా,స్థానిక ప్రజా ప్రతినిధులు




పూలవర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. అక్కడికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు కొల్లు రవీంద్ర సవితమ్మ, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు పల్లె సింధూర రెడ్డి కందికుంట వెంకటప్రసాద్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప,రాష్ట్ర ఎక్సైజ్ ప్రోహిబిషన్ డైరెక్టర్ నిషాంత్ కుమార్,ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ శర్మ, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,టీడీపి నాయకులు,కూటమి నాయకులు లాయర్ హరికృష్ణ, జ్యోతి ప్రసాద్,బెస్త చలపతి , సామకోటి ఆదినారాయణ , జౌళి అల్లా బకాష్ ,ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.10)జనసముద్రం న్యూస్
భూదాన్ పోచంపల్లి:-కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.గురువారం రోజున భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తున్నా ఇంకా రేషన్ కార్డులు లేని వాళ్ళు వేలాది మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు సన్న బియ్యం అందించడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం




కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని,ఇంకా పెన్షన్లు రాని వారికి కూడా అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంకా రుణమాఫీ రైతు భరోసా కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఎప్పుడు రుణమాఫీ రైతు భరోసా కింద డబ్బులు అందిస్తారో తెలియజేయాలని అన్నారు.పోచంపల్లి ప్రాంతం మూసీ జల కాలుష్యంతోఅనేక రకాలైన జబ్బులు,బాధలు,కష్టాలు ఈప్రాంతప్రజలు,రైతులు,కూలీలుఎదుర్కొంటున్నార ని వెంటనే జలకాలుష్యాన్ని అరికట్టడానికి ఎస్.టి.పి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సూచించారు.ఈ ప్రాంతంలో ప్రధాన పంట వరి,వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తానని చెప్పి సన్న రకానికి ఇస్తానని చెప్పడం విరమించుకొని దొడ్డు రకానికి కూడా బోనసివ్వాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి,మంచాల మధు,ప్రసాదం విష్ణు,అందెల జ్యోతి,మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి,పత్తి బిక్షపతి,సామ జంగారెడ్డి,కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేత..

**- 2003-04 పదవ తరగతి విద్యార్థుల ఔదర్యం...**
**- పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న గ్రామస్తులు..**

చిగురుమామిడి: జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10: కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు ఇటీవల అనారోగ్యంతో మృతి మృతి చెందగా వారి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ ను గురువారం అందజేసి శభాష్ అనిపించుకున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం చెందిన 2003,04 పదవ తరగతికి చెందిన పత్తెం సంతోష్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.నిన్న మొన్నటి వరకు తమతో కలిసి ఉన్న సంతోష్ తమ మధ్యలో లేకపోవడంతో తన జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సహాయం చేయాలని స్నేహితులంతా నిర్ణయించుకొని దాదాపు 20వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ తోపాటు వాటర్ సప్లై,పవర్ సప్లై అందేలా ఏర్పాటుచేసి సంతోష్ తల్లి భారతవ్వచేతులమీదుగాపాఠశాలప్రధానోపాధ్యాయు డు గోనె శివరాం,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ సమక్షంలో వాటర్ ప్యూరిఫైయర్ ను






ప్రారంభించారు.తన కుమారుడి జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేసిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుని జ్ఞాపకార్థం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయ విషయమని,పిల్లల దాహార్తి తీర్చడం అనేది సంతోషకరమైన విషయమని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.వాటర్ ప్యూరిఫైయర్ ను అంద చేసిన పూర్వ విద్యార్థులకు పాఠశాలప్రధానోపాధ్యాయుడు శివరాం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంతోష్ కుటుంబ సభ్యులు స్వప్న,విష్ణు తేజ,పూర్వ విద్యార్థులు సుంకరి శ్రీనివాస్,శ్రీమూర్తి శ్రీనివాస్,పత్తెం రమేష్(పీఆర్పీ న్యూస్), మేడబోయిన రాజు, గైని శ్రీనివాస్, చిలుమోజు శ్రీకాంత్, బత్తిని రవిందర్, బేడిగం రమేష్, పెసరి శ్రీనివాస్, శ్రీమూర్తి చిన్న శ్రీనివాస్, జీల రమేష్, జీల రాజు, గైని శ్రీకాంత్, దారబోయిన మహికాంత్, శ్రీమూర్తి పెద్ద శ్రీనివాస్,బొల్లి రమేష్,శనిగరం విజయ్, గంధం శ్రీధర్, శనిగరం రాజు,నాగరాణి,కనకలక్ష్మి, ప్రణిత,స్వప్న,రేణుక, సునీత,స్రవంతి,లత,ప్రవళిక,శ్రీలత,మిగతావిద్యార్థు లు పాల్గొన్నారు.

## వైభవంగా కామేపల్లి శివాలయం జీర్ణోద్ధర్ణ.

**- దేవతామూర్తులను గురు మందిరంలో తరలింపు.**
**- భక్తుల హరి నామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం**

కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ 10:
కామేపల్లిలో పురాతనమైన శ్రీ బాలత్రిపుర సుందరి సహితఇష్టకామేశ్వరిస్వామి దేవాలయం(శివాలయం) గురువారం జీర్ణోద్ధరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది తెల్లవారుజామున 3 గంటలకు శివాలయంలో గణేష్ పూజ హోమం అంకురార్పణ తదితర కార్యక్రమాలలో వే ద పండితులు బలగం భార్గవ శర్మ నేతృత్వంలోని సుమారు 11 మంది పురోహితులు వేద మంత్రోచ్చారణలు మరోవైపు భక్తులు శివనామ స్మరణ చేస్తుండగా కార్యక్రమం వైభవంగా జరిగింది అనంతరం దేవతమూర్తులను




ఆలయం ఎదురుగా ఉన్న గురు మందిరంలోనికి మంగళ వాయిద్యాలతో తరలించారు సుమారు 6 గంటల పాటు జరిగిన కార్యక్రమానికి కామేపల్లి తోపాటు పరిసర గ్రామ ప్రజలు వందలాది మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ మహంకాళి రామ నరసయ్య దమ్మలపాటి శివాజీ బండి శ్రీనివాస్ శేషారావు నాగయ్య కేశగాని వెంకటేశ్వర్లు నెహ్రూ ఫణి శర్మ సాయి కుమార్ రఘు కుమార్ మోసం కృష్ణమూర్తి తేరాల వెంకటేశ్వర్లు నారాయణ రావు అజ్మీర హరి ,రామ్ దాస్ హనుమంతరావు సైదులు బ్రహ్మం శ్రీనివాసచారి నాగేష్ మనోజ్ కుమార్ స్వర్ణ కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు మాజీ సర్పంచ్ సులోచన సాయిలు

వెల్దండ,ఏప్రిల్,11(జనసముద్రం న్యూస్)
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామానికి చెందిన రావిచెడు వెంకటేష్ నిన్న అకస్మాత్తుగా మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ సులోచన సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు అదేవిధంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ధైర్యంగా ఉండాలని అని అన్నారు వెంకటేష్ ఆత్మ ఏ లోకంలో ఉన్న శాంతి కలగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నాను అదేవిధంగా మృతుడి కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గణేష్ యాదగిరి జంగయ్య చందు జంగయ్య చెన్నయ్య మల్లయ్య యాదయ్య పాల్గొన్నారు



# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర

**- భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం**
**- టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.10) జనసముద్రం న్యూస్
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎఐసిసి,పిసిసి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాం గరక్షణ పాదయాత్ర నిర్వహించబడింది.
ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎం ఏ.ఫహీంముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.
అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి






రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదానంద్,శంకర్ గౌడ్, మాజీకార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు తదితరులు పాల్గొన్నారు.

# బంజర్ దొడ్డుల... జాడ ఎక్కడ...?

**- బంజర్ దొడ్డుల జాగా ఉన్నట్టా లేనట్టా....**
**- బందెల దొడ్డుల పునర్జీవనానికి ప్రభుత్వ జోక్యం అవసరం....**

మెదక్ జిల్లా ప్రతినిధి,
కొల్చారం ఏప్రిల్10 (జన సముద్రం న్యూస్ ) :- గ్రామపంచాయతీలలో ఉన్న బంజర దొడ్డులు గతంలో గ్రామీణ ప్రాంతాలలో పశుసంపద నిర్వహణలో కీలక పాత్ర పోషించాయి. అయితే, నేడు ఈ బంజర దొడ్డులు అక్కడక్కడా మాత్రమే కనిపిస్తున్నాయి. పంట పొలాలలో ఆవులు, గేదెలు వంటి పశువులు చొరబడి నష్టం కలి గించినప్పుడు వాటిని గ్రామపంచాయతీ అధికారులు తీసుకొచ్చి ఈ బంజర దొడ్డులలో ఉంచుతారు. ఆ తర్వాత యజమానుల నుండి జరిమానా వసూలు చేసి, పశు వులను వారికి అప్పగిస్తారు. ఈ విధానం గ్రామీణ రైతులకు పంటలను కాపాడు కోవడంలో సహాయపడుతుంది మరియు గ్రామపంచాయతీలకు కొంత ఆదాయాన్ని కూడా అందిస్తుంది. అయినప్పటికీ ఈ బంజర దొడ్డుల పరిస్థితి పట్ల ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని అనేకమంది విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యా ప్తంగా ముఖ్యంగా మెదక్ జిల్లాలోని కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ బందెల దొడ్డులు క్రమంగా కనుమరుగ వుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఈ దొడ్డులకు సంబంధించిన స్థలాలు కూడా అదృశ్యమైనట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాల్లో పశువులు చొరబడితే వాటిని నియంత్రించడానికి సరైన సౌకర్యాలు లేక పోవడం వల్ల నష్టం మరింత పెరుగుతోంది.ఈ బంజర దొడ్డుల నుండి వచ్చే జరిమానా రూపంలోని ఆదాయం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. అయితే ఈ దొడ్డులను నిర్వహించడంలో మరమ్మతులు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం. స్పష్టంగా కనిపిస్తోంది. రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ గ్రామపం చాయతీ సంబంధిత శాఖ అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. బంజర దొడ్డుల మరమ్మతులతో పాటు, వాటికి సంబం ధించిన స్థలాలను కాపాడటం అధికారులకు ఎంతైనా అవసరం ఉందని వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు. అవసరమైన సౌకర్యాలను కల్పించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చని వారు సూచిస్తు న్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో బంజర దొడ్డుల పరిస్థితిని పరిశీలిస్తే, అనేక చోట్ల అవి శిథిలావస్థలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని గ్రామాల్లో ఈ దొడ్డులు పూర్తిగా నిరుపయోగంగా మారాయి మరికొన్ని చోట్ల వాటి ఉనికి కూడా లేకుండా పోయింది.
ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి జిల్లా అధికారుల గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదాహరణకుబంజరదొడ్డులను పునరుద్ధరించడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం వాటి నిర్వహణకు స్థానిక సంఘాలను బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలు చేపట్టవచ్చు, చివరగా, బంజర దొడ్డులు కేవలం పశువుల నిర్వహణ కోసం మాత్రమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగంగా కూడా పనిచేస్తాయి. వీటిని కాపాడటం ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, గ్రామపంచాయతీల స్వయం సమృద్ధికి కూడా దోహదపడవచ్చు. అందుకే, ఈ సమస్యపై ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వినియోగంలోకి వచ్చిన జిల్లా పోలీసు సాయుధ దళ నూతన కార్యాలయ భవనం




**-సంతోషం వ్యక్తం చేస్తున్న సాయుధ దళ పోలీసు అధికారులు, సిబ్బంది**
**-ఎస్పీ ని ఘనంగా సన్మానించిన సాయుధ పోలీసులు**

వనపర్తి జిల్లా ఏప్రిల్ 10 జనసముద్రం: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగంలోకి వచ్చింది. నేపథ్యంలోకి వెళితే కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాతకాలికంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల 88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు





విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి తెలిసింది. నూతన పోలీసు సాయుధ దళ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవ తీసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో చర్చించారు. కలెక్టర్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు, పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ 2లక్షల 50వేల రూపాయల సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనంయొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు సాయిధ దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఎస్పీ సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పల నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకుల అరెస్టుకు నిరసనగా పీజీ కళాశాల గోదావరిఖనిలో తరగతుల బహిష్కరణ

జనసముద్రం న్యూస్ : 10 ఏప్రిల్
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ పిలుపుమేరకు 12 విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులునిన్నహైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నందు సానుకూల వాతావరణంలో ఉద్యోగ భద్రత , సెవెంత్ పే స్కేల్ అమలులో భాగంగా నిరసన తెలియజేయడానికి వెళ్లిన 800 కాంట్రాక్ట్ అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.
అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన అధ్యాపకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. దీనికి నిరసనగా స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో గురువారం తరగతులను బహిష్కరించడం జరిగింది.
దీనికి నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు మద్దతు పలకడంతో ఈ నిరసన విజయవంతంమైంది.




శాతవాహన యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ యాట ప్రసాద్, డాక్టర్ రవి, డాక్టర్ రమేష్, రెడ్డి అజయ్ కుమార్, యాదయ్య, 1శ్యాం ప్రసాద్, డాక్టర్ సుధ, రవీందర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# స్వర్ణకారులు వీధిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన టౌన్ సీఐ సురేష్ కుమార్





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి.
భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటీకాల దేవేందర్ చారి గారి ఆధ్వర్యంలో స్వర్ణకార వీధిలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం జరిగినది.
ఈ ప్రారంభోత్సవానికి భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ గారిచే ప్రారంభోత్సవం జరిగింది.
ఈ కార్యక్రమనీకి పట్టణ ఎస్ఐ కుమార స్వామి విచ్చేసినారు మరియు పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి శ్రీనివాస్ చారి కోశాధికారి మునుగంటి సాయి ఆల్ ఇండియా సీసీ మెంబర్ కీసరీ శ్రీకాంత్ చారి గౌరవ అధ్యక్షులు దాసోజు విశ్వరూప చారి లక్ష్మీనారాయణ ఎర్రోజు రవి జిల్లా విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి వెల్దుర్తి వేణు జిల్లా కోశాధికారి గిరిధరచారి మరియు పట్టణ సభ్యులు పానుగంటి నరసింహ చారి బారాది రమేష్ కుచ్చుల కంటి శ్రీనివాస్ చారి తోగిటి భాస్కర్ ఎర్రోజు రాజు ఆకునురి ప్రసాద్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శాతవాహన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

జనసముద్రం న్యూస్:(కరీంనగర్ ప్రతినిధి ఏప్రిల్ 10)
2025-26 లయనిస్టిక్ సంవత్సరానికి పట్టణంలోని సీనియర్ లయన్స్ క్లబ్ అయిన శాతవాహన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడిగా లయన్ దాసరి తిరుపతి రెడ్డి, కార్యదర్శిగా లయన్ గాండ్ల చంద్రశేఖర్, కోశాధికారిగా లయన్ పసునూరి సురెందర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి ప్రకటించారని క్లబ్ అధ్యక్షుడు లయన్ రాంమోహన్ రావు తెలిపారు. నేడు కరీంనగర్లో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణ కార్యక్రమం ప్రారంభంలో అధ్యక్షులు రాంమోహన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం శాతవాహన క్లబ్ పలు అమూల్య సేవాకార్యక్రమాలు నిర్వహించామని, నూతన కార్యవర్గం మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. 22 ఏండ్ల సేవా చరిత్రకు చిరునామాగా నిలిచిన శాతవాహన లయన్స్ క్లబ్ ప్రతి ఏట అవసరార్థులకు పలు సేవలను చేయడంలో కీలక భూమిక పోషిస్తుందని గుర్తు చేశారు. సీనియర్ లయన్స్ ఎన్ ప్రసాద్ రావు, బి నర్సింగ




రావు, ఇనుగుర్తి రమేష్, ఎం సత్యనారాయణ రావులు మాట్లాడి మన క్లబ్ను లయన్ జిల్లాలో ఉన్నత స్థానంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ కె సత్యం, కోశాధికారి లయన్ పి సురెందర్, లయన్ ఎస్ మనోహరాచారి తదితరులు పాల్గొని సభ్యులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# కవి గౌతమ్ లింగా కి వంశీ అంతర్జాతీయ ఉగాది పురస్కారం



కామేపల్లి, జనసముద్రం ఏప్రిల్ 10 :
ఖమ్మం పట్టణానికి చెందిన ప్రవాస కవి గౌతమ్ లింగా కి ప్రతిష్ఠాత్మక వంశీ అంతర్జా తీయ ఉగాది పురస్కారం అందజేయనున్న ట్లు వంశీ ఇంటర్నేషనల్ అధ్య క్షుడు డా.వంశీ రామరాజు గురువారం తెలిపారు.వివిధ రం గాల్లో అత్యున్నత స్థాయిలో ప్రతిభని కనబరిచిన పలువురి కి ఈ అవార్డులు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.శనివారం సాయంత్రం త్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో ఈ పుర స్కార ప్రధానం ఉంటుంది.గౌత మ్ లింగా అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు ఖ మ్మం కవులు హర్షం వ్యక్తం చేశారు.గౌతమ్ లింగా ఐసిడి ఎస్ కామేపల్లి సర్కిల్ సూపర్వై జర్ పారుపల్లి లక్ష్మి కుమారు డు.అవార్డుకి గౌతమ్ లింగా ఎంపిక కావడం పట్ల ఐసిడిఎస్ అధికారులు,సూపర్వైజర్లు,సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, మండల వాసులు, ప్రజా ప్రతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.

# మార్కులు వద్దు... గ్రేడింగ్ ముద్దు డిఈఓ కు మెమోరండం అందజేత

## -బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జలందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.10)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి,గ్రేడింగ్ విధానంలో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓ కు మెమోరెండం ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూరుతుందని అన్నారు.విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది.విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం,గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విద్యార్థులందరికీ ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు.ఒకే జీపీఏ గా చూపించే వారిని ఇప్పుడు మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు.రాష్ట్ర లో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు.ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్,బట్టిరెడ్డి రవీందర్ రెడ్డి,తోటకూరి యాదయ్య,నోముల బస్వా రెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లేర్ల అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమం

## ౨-హాజరైన సూపర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.10) జనసముద్రం న్యూస్
ఆత్మకూర్ (యం) మండలంలోని పల్లేర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాలలో అధిక పోషక విలువగల పదార్థాలు ఉంటాయని గర్భిణీలు,బాలింతలు ఈ ఆహారాన్ని తీసుకోవాలని,గర్భవతులు బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.తల్లులకు,గర్భిణీ స్త్రీలకు,బాలికలకు మిల్లెట్స్ గురించి,రక్తహీనత,చిరుధాన్యాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు



మాధవి,అండాలు,మేఘాలతమరియు చిన్నారులు, తల్లులు,గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 11,ఏప్రిల్,2025

# విమల రణదీవే ను ఆదర్శంగా తీసుకోవాలి -దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.10) జనసముద్రం న్యూస్
భువనగిరి:–కార్మిక కార్మిక ఉద్యమ నేత విమల రణదీవే ని కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. ఈ సిఐటియు ఆధ్వర్యంలో విమల రణదీవే 84వ జయంతి సందర్భంగా భువనగిరిలోని జగదేపూర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ విమల రణదీవే మధ్యతరగతి కుటుంబంలో జన్మించి కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసినదని,అన్ని రంగాల్లో పనిచేస్తున్న మహిళ కార్మికులకు,ఉద్యోగులకు చట్టాలు కావాలని మహిళా ఉద్యోగ కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించిందని,కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని,కార్మికులశ్రమనుదోచుకుంటున్నాయని,మహిళా కార్మికులపై అనేక రకాలైన వేధింపులు దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని,విమల రణదీవే ని ఆదర్శంగా తీసుకొని నేటి కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ,కృష్ణ నాయకులుఊదరిరామచందర్,ఐలేష్,ధర్మయ్య,ఎల్లయ్య,లక్ష్మీ,భవాని తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మహా యజ్ఞం

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 10 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం మడూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవం గ్రామ పురోహితుడు విశ్వం పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం గణపతి పూజ పుణ్యవచనం ఆంజనేయ స్వామికి సింధూరం ధ్వజరోహణం రుద్రహోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పండితులు రాఘవేంద్ర శర్మ తెలిపారు.
ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచినీటి బోర్ వేస్తున్న పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
(ఏప్రిల్.10)జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపల్ విలీనం అయిన గ్రామం పకీర్ టేక్య గ్రామంలో నూతనంగా మంచి నీటి బోర్ వేస్తున్న పనులను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో మంచి నీటి కొరత ఉంటుందన్న ఉద్దేశంతో గతంలో తమ పాలక వర్గంగా సహకారంతో తీర్మానం చేసుకోవడం జరిగిందని,ఇప్పుడు ఎండలు తీవ్రంగా ఉన్నందున గురువారం రోజున పకీర్ టేక్య గ్రామంలో ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మంచి నీటి బోర్ వేయడం జరుగుతుందని,కావున ప్రజలు మంచి నీరు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రూప్ సింగ్,నాయకులు మెరుగు నరేష్,కిషన్ సింగ్,రాం సింగ్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ శాఖలపై ఆర్డిఓ సమీక్ష సమావేశం







జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 10:
జైపూర్ మండల ప్రత్యేక అధికారి (మంచిర్యాల) రెవెన్యూ డివిజనల్ అధికారి గూడూరు శ్రీనివాసరావు ప్రభుత్వ శాఖలపై గురువారం జైపూర్ ఐకెపి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు,
ఆర్డిఓ గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మంచినీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలనుసందర్శించిఉన్నసమస్యలనుపరిష్కరించాలని , అంగన్వాడి కేంద్రాలలో స్టాక్ రిజిస్టర్స్, పిల్లల హాజరు గమనించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులనకు సూచించారు, ఈ కార్యక్రమంలో జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, తహసిల్దార్ వనజ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ విద్యాసాగర్, పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి: సునీల్ కుమార్ ఎంపీడీవో,ఎంఈఓ కె.నాగయ్య.

జనసముద్రం న్యూస్, పినపాక, ఏప్రిల్ 10.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అందజేస్తున్న సౌకర్యాలను వివరించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంఈఓ నాగయ్య అన్నారు. పినపాక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరానికి కావలసిన యూనిఫాం క్లాత్ ను పాఠశాలల వారీగా పంపిణీ చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభించే నాటికి టైలర్లతో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులచే విత్తన సేకరణ, పాఠశాలల్లో మొక్కలు పెంచడం, ఇంకుడు గుంతల నిర్మాణం, శానిటేషన్ తదితరఅంశాలపైతగిన శ్రద్ధ వహించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. నాగయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ గోపాల్, రమణ, విజయలక్ష్మి, ఐకెపి ఎపిఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న కొత్తకోట పోలీసులు వనపర్తి డి ఎస్పీ

## బంగారు దుకాణంలో 6తులాల బంగారం దొంగతనం



వనపర్తి జిల్లా ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్ : బంగారు కొనుగోలు చేయాలని దుకాణానికి వచ్చి బంగారు బిస్కెట్ దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో చోటుచేసుకున్నది కేసు వివరములు: ఫిర్యాది దారునికి కొత్తకోట టౌన్ లో శ్రీ శివహనుమాన్ అనే జ్వెలేరి షాప్ కలదు. తేదీ:03.04.2025 నాడు ఉదయం అందజ 10:00 గంటల సమయంలో పిర్యాది ఇప్పటిలాగే తన జువెలరీ షాపు తెరిచి మహబూబ్ నగర్ లో పని ఉండగా తన గుమాస్తా అయిన మహేందర్ మరియు రవి లకు షాపు. చూసుకోమని బాధ్యతలు అప్పగించి వెళ్ళినాడు, పిర్యాది షాప్ నుండి వెళ్ళే సమయంలో గోల్డ్ బిస్కెట్ బరువు దాదాపు 60.159 గ్రాములు గలదానిని పిర్యాది కూర్చునే చోట కౌంటర్లో పెట్టి, లాంగ్ చైన్ పుస్తెలతాడు చేయడానకి వర్కర్ కి ఇవ్వమని చెప్పి వెళ్ళినాడు, సిర్యాది మహబూబ్ నగర్ లో ఉండగా పిర్యాది యొక్క గుమస్తా మచ్చేందర్ తనకు ఫోన్ చేసి కౌంటర్లో ఉన్న బంగారు బిస్కెట్ కనిపించడం లేదని చెప్పగా వెంటనే పిర్యాది షాప్ కి వచ్చి షాపులో ఉన్న సీసీ కెమెరాలు చూడగా ఉదయం దాదాపు 11:15 నిమిషాలకు ముగ్గురు ఆడవాళ్లు మరియు ముగ్గురు చిన్నపిల్లలతో కలిసి తన షాపు దగ్గరికి వచ్చి షాపులో గుమస్తాతో బేరమాడుతున్నట్లు నటించి అందులో నుండి ఒక అమ్మాయి వయసు దాదాపు 12.సంవత్సరాలు షాపు కౌంటర్లో నుండి గోల్డ్ బిస్కెట్ దొంగిలిం చినట్లుగా స్పష్టంగా కని పించినది, అట్టి దొంగలు కస్టమర్లు గా నటించి పిర్యాది షాప్ లో నుండి బంగారు బిస్కెట్ దొంగిలిం చుకొని పారిపోవడం జరిగింది. నేరస్తులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్, వనపర్తి పర్యవేక్షణలో,వనపర్తి డి ఎస్పీ, వెంకటేశ్వర్ రావు, కొత్తకోట సీఐ, రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తేది 10.04.2025 నాడు నిందితులలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని, ప్రశ్నించగా, నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారు. నేరం చేసిన తీరు: మొత్తం ఏడుగురు వ్యక్తులు అందులో ఇద్దరు మగ వారు, ఐదు మంది ఆడవారు, అందులో ఇద్దరు అందాజ 12 సంవత్సరాలు గల అమ్మాయిలు, ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం తేదీ 02.04.2025 నాడు రాత్రి 10:30 గంటల కు కొత్తకోట పట్టణానికి వచ్చి, ఆర్ కె రెసిడెన్సీ అను పేరు గల లాడ్జి లో రూమ్ తీసుకొని బస చేసినారు. తిరిగి తేది 03.04.2025 నాడు ఉదయం పుట బంగారు షాపును చూసుకొని అందులో షాప్ కౌంటర్ లో యజమాని లేదని గమనించి షాపులోకి ఆడవారు అందరూ బంగారు కొనుగోలు చేయుచున్నట్లుగా నటించి బంగారు షాపులో ఉన్న వ్యక్తికి అడ్డంగా ముగ్గురు నిలబడి మాట్లాడుతూ ఉండగా అందులో మిగితా ఇద్దరు కలిసి ఒక కుర్చీ తీసుకొని దాని పై ఎక్కి కౌంటర్ టేబుల్ గ్లాస్ అర నుండి బంగారు బిస్కెట్ను షాపులో పనిచేస్తున్న వ్యక్తికి కనిపించకుండా దొంగిలించినారు. అక్కడి నుండి బయటకు వచ్చి ఆటోలో కొద్ది దూరం వెళ్లి పథకం ప్రకారం అప్పటికే అక్కడ వారి వెంట వచ్చిన మగవారు కారు ఆపుకొని, వీరికోసం ఎదురు చూస్తూ ఉండగా, అట్టికారు ఎక్కి కర్నూల్ వైపుకు పారిపోయినారు.
నేరస్తుల వివరరాలు
ఎ1: నంద కిషోర్ పవార్ తండ్రి కిషోర్ పవార్, వయస్సు 30 సంవత్సరాలు, కులం పర్ది, వృత్తి: వ్యవసాయం, నివాసం: రాంగవన్ గ్రామం చన్నవంగి మండలం, జాల్నా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం.
ఎ2: రోహిత్ మచ్చీంద్ర దుకాలే సియో మచ్చీంద్ర దుకాలే, తండ్రి మచ్చింద్ర దుకాలే, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: వడ్డార్, ఓసీ: అగ్రిల్ రో పచోడ్ గ్రామం, పైఠాన్ మండలం, ఔరంగాబాద్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం.
ఎ3: ఆకాష్ అన్ కుష్ పాదుల్కర్ అలియాస్ అలియాస్ సీతాల్ భర్త సోలే అదుల్కర్ అజయ్ జ్యోతిరామ్ బేబ్ సేజ్ 22 సంవత్సరాలు, కులం కులం దిసాడి, డిగ్రాడ్ గ్రామం, దేవరత్ పోస్ట్, బీడ్ జిల్లా, మహారాష్ట్ర.
5: నిర్మల భాయి కాలే భర్త పండిత్ కాలే వయస్సు: 64 సంవత్సరాలు, కులం పార్థ రంగవరం గ్రామం, చన్నవంగి మండలం మహారాష్ట్ర రాష్ట్రం
6, మైనర్ బాలిక వయస్సు : 13 సంవత్సరాల
7: మైనర్ బాలిక వయస్సు సుమారు 12 సంవత్సరాలు
నేరస్తుల నుండి స్వాదీనం
6 తులాల బంగారం. 1స్విఫ్ట్ డిజైర్ కారు
3– సెల్ ఫోన్లు స్వాధీనం.
కేసును చెడించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని కొత్తకోట సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు, కానిస్టేబుళ్లు, మురళి, యుగంధర్ గౌడ్, సత్యనారాయణ,మహిళ కానిస్టేబుల్, ప్రవళిక, డి ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు,కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి

**- వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ**
**- రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో కలెక్టర్ ఆరా**
**- పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశం**
**- పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలి**
**- ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- నల్లచెరువు ట్యాంక్ బాండ్ సందర్శన**
**- నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి**
**- చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలి**
**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**









వనపర్తి జిల్లా ఏప్రిల్ 10 జనసముద్రం:
రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

**నల్లచెరువు ట్యాంక్ బాండ్ సందర్శన**

నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ దగ్గర సీసీ కెమెరాలు అమర్చాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ జిమ్ మీదుగా వెళ్ళిన విద్యుత్తు లైను పక్కకు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా చుట్టూ ఫెన్సింగ్ తో పాటు, విద్యుత్ స్తంభాలకు లైట్లు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు.

**ఎస్సీ, బిసి బాలికల వసతి గృహాల సందర్శన**

జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ సందర్శించారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రిమెట్రిక్ హాస్టల్ ను కూడా సందర్శించి భవనంలో విద్యార్థుల వసతి సామర్థ్యంపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ డిఈకి సూచించారు. అనంతరం కేటీఆర్ నగర్ లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి మరమ్మతులు చేయడానికి అవకాశం ఉందా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, బసవన్న గడ్డలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు వసతి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో సునీల్ కుమార్.

జన సముద్రం న్యూస్, పినపాక, ఏప్రిల్ 10.
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో నిరుద్యోగుల ఆశాకిరణమైన రాజీవ్ యువ వికాసం ఋణముల కొరకుదరఖాస్తుచేసుకొనుటకుఈనెల 14.04.2025 న చివరి తేది కావున దరఖాస్తుదారులు త్వరగా దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీఓ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. నేటి వరకు రాజీవ్ యువ వికాసం పథకములో SC-185,ఎస్టీ-243, BC-282,మైనార్టీ -17, ఇతరులు -8 మొత్తం735మందిదరఖాస్తులుద్వారా సమర్పించారని మిగిలిన వారు 14 వ తేది మధ్యహ్నం 3:30 గంటలలోపు దరఖాస్తులు సమర్పించవచ్చని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.
ఈ పథకము ద్వారా అర్హులైన దరఖాస్తు దారులకు ప్రభుత్వనియమనిబందనల ప్రకారం లబ్దిచేకూర్చడం జరుగుతుంది అని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని, ఎవరైనా దరఖాస్తుదారులను డబ్బులు అడిగితే తమకి నేరుగా పిర్యాదు చేయవచ్చని తెలియజేసారు.



# రేషన్ కార్డ్ లబ్ధిదారుడి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.10) జనసముద్రం న్యూస్
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్:-
రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో ఒక లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సన్నబియ్యం లబ్ధిదారుడు రమణయ్య ఇంట్లో టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఎ ఫహీం,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్,,మాజీడిప్యూటీమేయర్రెడ్డిశెట్టిశ్రీనివాస్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,పలువురు మాజీ కార్పొరేటర్స్,పలువురు నాయకులుతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను వివరాలు అడిగారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని చెప్పినలబ్ధిదారులు ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు.200 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్,రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి వజ్రేష్ యాదవ్ వారి నుంచి ఆరా తీశారు.ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

# రేపు డిండిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు,సహకరించిన దాతలు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10 : డిండి : హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని శ్రీచెన్నకేశవస్వామి దేవాలయంలో స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర చైత్ర శుక్ల పౌర్ణమి12-04-2025 శనివారంహనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆమనగంటి కృష్ణ తెలిపారు.ఆరోజు ఉదయం 6-00 గంటలకు విశేష అభిషేకము,8-00 గంటలకు సింధూర అలంకరణ అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.
అనంతరం మధ్యాహ్నం 1:00 అన్న ప్రసాద వితరణకార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు,సాయంత్రం 5:00 గంటలకు గ్రామ పురవీధుల్లో మేళ తాళాలు,కోలాటాలు,డీజే పాటల నడుమ స్వామివార్ల శోభాయాత్ర(ఊరేగింపు) అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కృష్ణ తెలిపారు.
ఈ జయంతి కార్యక్రమాన్నిదాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు,దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అన్నప్రసాద వితరణకు 30,000,డిండి పట్టణానికి చెందిన గంజి నగేష్ 13 ఫీట్ల శ్రీరాముని విగ్రహానికి ఒక లక్ష ఐదువేలు,మాజీ ఎంపిటిసి ఆమనగంటి రాధిక కోలాటాల కార్యక్రమానికి 25,000,కాంగ్రెస్ నాయకులు బాదమోని శ్రీనివాస్ గౌడ్ డీజే సౌండ్ కి 25,000,లిటిల్ మాస్టర్ స్కూల్ చైర్మన్ పులిగిల్ల శ్రీపతిరావు కరపత్రాలు,పోస్టర్లు దాతలుగా ఆర్థికసహాయ సహకారాలు అందించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ,పరిసర గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కృష్ణ కోరారు.




# ఇంటి పన్నులు నల్లా బిల్లులు చెల్లించి చొప్పదండి పట్టణాభివృద్ధికి సహకరించగలరు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు 2025 %-%26వ ఆర్థిక సంవత్సరమునకు గాను ఆస్తిపన్ను చెల్లించే వారికి తేది: 30.04.2025 లోపు చెల్లించి 5శాతం రాయితీ పొందగలరని, అదేవిధంగా ఆస్తిపన్నుతో పాటు నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మరియు అడ్వర్టైజ్మెంట్ ఫీజులు సంబంధిత వార్డు అఫీసర్ లేదా బిల్ కలెక్టర్ లకు గాని, మున్సిపల్ ఆఫీస్ యందు గాని సంప్రదించి చెల్లించగలరని, https://cdma.cgg.gov.in ద్వారా కూడా చెల్లించవచ్చునని, త్వరగా చెల్లించి చొప్పదండి పట్టణ అభివృద్ధికి ప్రజలు తోడ్పడగలరనీ మున్సిపల్ కమీషనర్ నాగరాజు కోరారు.

# ముడిగ మునిగెల గొల్లపల్లి మండారి వంశీయులు జాతరను జయప్రదం చేయండి

## బావురుగొండలో జాతర ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10:
గంగారం మండలం భావురుగొండ గ్రామంలో ఈ రోజు ముడిగ వంశీయుల ఇలవేల్పు జాతర అయిన శ్రీ శ్రీ శ్రీ నాగరాజు స్వామి జాతర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వపురం మండలం గొండిగూడెం గ్రామంలో ఏప్రిల్ 18.19.20.25.న జరగబోయే జాతర ను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని జాతర ఆహ్వాన గోడ పత్రికలను ముడిగ వంశీయులు పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ నాగరాజు స్వామి జాతర నిర్వహణ సలహాదారులు ముడిగ రామచందర్ జాతర ప్రచార కార్యదర్శి ముడిగ విజయ్ కుమార్ జాతర గ్రామ కమిటీ ముడిగ వెంకటస్వామి ముడిగ పొత్తయ్య వెంకటయ్య సుధాకర్ లక్ష్మీనారాయణ మాజీ ఉప సర్పంచ్ బుచ్చయ్య ప్రసాద్ సుధీర్ హరికృష్ణ బాలచందర్ సుధీర్ భాస్కర్ రామకృష్ణ వెంకటరమణ జయలక్ష్మి సీతమ్మ రత్నమ్మ కవిత ముడిగ వంశీయులు భావురుగొండ పంచాయతీ కార్యదర్శి అలం కృష్ణవేణి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య పాల్గొని శ్రీ శ్రీ శ్రీ నాగరాజు స్వామి జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, గురువారం, ఏప్రిల్ 10:-
మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, జిల్లా డైరీ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ప్రెసిడెంట్ గా చిట్టోజు శ్రీనివాస్, కార్యదర్శి సారిక చైతన్య, కోశాధికారి కొంగల తిరుపతిరావు, మండల గౌరవ అధ్యక్షుడు మోదుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజేష్, సంయుక్త కార్యదర్శి షేక్ మదర్ సాహెబ్, తోటపల్లి తిరుపతిరావు, మండల ప్రచార కన్వీనర్ హెచ్ పోటి, కార్యవర్గ సభ్యులు గంగుల గోపయ్య స్వామి గా ప్రమాణ స్వీకారం చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా అని శెట్టి పొన్నం చందర్ ఎమ్మార్వో, ఎస్సై కే మధు బాబు, దేవర నాగరాజు వేములూరి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మారగాని వెంకట్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిన్నం కనకారావు, ప్రధాన కార్యదర్శి నీరుడు తిరుపతిరావు, కోశాధికారి ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు వచ్చినారు. బోనకల్ మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వ్యవస్థాపకులు పల్లా శ్రీనివాస్, మామిళ్ళ నరసింహారావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ, బోనకల్ మండలం ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ శివాజీ, రాకేష్, శ్రీనివాస్, సలీంబాబు, రాజు, నాగరాజు, తదితర ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రీ



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 10,పోలవరం ప్రతినిధి:
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గూడెం గ్రామములో శ్రీరామనవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే బాలరాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్ ఎక్స్ జెడ్పిటిసి మరియు పసుపులేటి రాము జనసేన పార్టీ నాయకులు దుర్గ ప్రసాద్ నరేంద్ర రాయి సుబ్బారావు నెరసు సుబ్బారావు మామిళ్ళ అప్పారావు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో స్వాగతం పలికినారు వీర మహిళలు యాదవ యూత్ గ్రామస్తులు అందరూ పాల్గొని ఎంతో ఆనందదాయకంగా పండుగని జరుపుకున్నారు వచ్చే శ్రీరామనవమికి మూడు రోజులు అంగరంగ వైభవంగా చేయాలని ఎమ్మెల్యే బాలరాజు రవికుమార్ గారు ఘనంగా చేద్దామని గ్రామస్తులుము అందరము కలిసి చేద్దామని తెలియపరిచినారు మరొకసారి గ్రామస్తులందరికీ శుభాకాంక్షలు తెలియపరిచినారు గ్రామ యాదవ సంఘం పెద్దలు మరియు యూత్ మరియు వీర మహిళలు వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు

# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.10)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి,బిఆర్ఎస్వై ఆధ్వర్యంలో వేములకొండ గుట్ట నుండి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు ఈ నెల 15 నుండి 17 వరకు నిర్వహించే పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.
ఈకార్యక్రమంలోబిఆర్ఎస్వి,బిఆర్ఎస్వై రాష్ట్ర నాయకులు డా.వల్లమల కృష్ణ,బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్, శిగ వెంకటేష్ గౌడ్,కోనపురం శేషిపాల్,కార్యదర్శులు నాగారం ప్రశాంత్,యూత్ వింగ్ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు శేఖర్ రెడ్డి,నాయకులు అంకర్ల మురళి,మట్ట ధనుంజయ గౌడ్,బిఆర్ఎస్వి నాయకులు బాలెంల అవినాష్,జక్కి నాగేష్,అర్వుల అరవింద్,మాజీ వలిగొండ జెడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.10) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం మక్త అనంతారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ధారబోయిన రాములు కుమారుడు శ్రీకాంత్ శిరీష్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల అశోక్,మాజీ సర్పంచ్ పసులాది లావణ్య శ్రీనివాస్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధానకార్యదర్శి జక్కి నగేష్,అంజిరెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,మక్త అనంతరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 10:
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ డీజీఎం (పర్సనల్) అజ్మీరా తుకారం లో మంగళవారం రోజున కలిసి పలు సమస్యలపై హెచ్ ఎం ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ హెచ్ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో ఐడి యాక్ట్ (1947) సెక్షన్ 3 ప్రకారం వర్క్స్ కమిటీని ఏర్పాటు చేయాలని, కమిటీ సమావేశాన్ని నెలకొకసారి ఏర్పాటు చేయాలని మీటింగ్ లో ప్రతి విభాగం నుండి ఇద్దరిని తీసుకొని కమిటీలలో చేర్చాలని క్యాంటీన్ కూడా గత కొన్ని రోజులుగా మూసి వేయడం జరిగిందని వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ప్రారంభించాలని, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలని, వి వి ఆర్ కంపెనీ కి సంబంధించినటువంటి ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్ వెంటనే చేయాలని, 13 800 నుంచి 16800, జీతం ఉన్న ఫిక్స్ కేటగిరీ వాళ్లకు, డైలీ వేజెస్ గా సీనియార్టీ ప్రకారం సెమీ స్కిల్డ్, స్కిల్డ్ కేటగిరిగా వెంటనే ప్రమోట్ చేయాలని, 13800, నుంచి 16500, ఫిక్స్ కేటగిరీలో ఉన్న కార్మికులకు బోనస్, బెనిఫిట్స్ లాస్ అవుతారు కాబట్టి, 21,000 జీతం దాటిన కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు, హెల్త్ ఇన్సూరెన్స్ సింగరేణి సంస్థ చేపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ హెచ్ ఎం ఎస్ జనరల్ సెక్రెటరీ విక్రమ్ కుమార్, ఉపాధ్యక్షుడు సాయి కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి రిక్కుల నరసింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్నాధుల రాజు పాల్గొన్నారు

# ప్రాథమిక కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలి : డాక్టర్ దుర్గా భవాని.

జనసముద్రం న్యూస్, పినపాక, ఏప్రిల్ 10.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు గురించి గర్భిణీ మహిళలలకు అవగాహన కల్పించాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించి నమ్మకం పెంచాలని అన్నారు. ప్రాథమిక కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి లలో ఎక్కువ గా జరిగే విధంగా చూడాలని ఆమె సూచించారు. మాతా శిశు మరణాలు జరగకుండా ప్రతి ఉప కేంద్రాల పరిధిలో



ఆహోగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పినపాక వైద్యాధికారి దుర్గ భవాని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.10)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-
మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది చంద్రకళ సుదీర్ రెడ్డి 50వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి నివాసంలో కలిసి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్,మాజీ ఆలయ ధర్మకర్త మెరుగు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా - మీ భవిష్యత్తు అవకాశాలు

- యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోగలరు
- అంబటి తరుణ్ రెడ్డి బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.10)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ ప్రాంగణంలో ఈనెల ఏప్రిల్ 13న ఆదివారం రోజున ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా అంబటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 50 కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని,దీని ద్వారా 1500 ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పించనున్నామన్నారు.విద్యార్హత బీటెక్,డిగ్రీ,ఇంటర్,టెన్త్,ఐటిఐ,ఫార్మా చదివిన వారే కాకుండా,నాన్ స్కిల్ ఉద్యోగ అవకాశాలు కూడా ఈ జాబ్ మేళాలో కొన్ని కంపెనీలు కల్పిస్తున్నాయి.జాబ్ మేళాకు విచ్చేసే ప్రతి ఒక్కరూ తమతో పాటు 8 కాపీలు రిస్యూమ్,డిగ్రీ సర్టిఫికెట్స్,పాన్ కార్డ్,ఆధార్ కార్డ్,జిరాక్స్ కాపీలు తమ వెంట తెచ్చుకోగలరు.కాబట్టి బీబీనగర్,భువనగిరి కి సంబంధించిన యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంబటి అరుణ్ రెడ్డి కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram